ANDHRA BHOOMI ... Grams: "BHOOMI"
SECUNDERABAD, ANDHRA PRADESH Phone: Editorial—72127 Office—Three Lines—72126 ... Redg. H. 309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-10	4-75	5-35
మూడు నెలలకు	12-25	14-00	16-00
అర్ధ సంవత్సరానికి	24-00	27-50	31-50
సంవత్సరానికి	47-00	54-00	62-00

విపరాలకు సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆంధ్ర)

కొత్తగా వచ్చిన ఫుల్‌వాయిల్స్
మార్కెట్-సింథటిక్ సెమి షిఫాన్స్
"చీరెలు"
వివిధ రకాలు గోలీలు ప్రింట్స్‌లో వున్నాయి
DAYAL'S TILAK ROAD HYDERABAD
టెలిఫోన్: ఆనర్ కార్నర్ హైదరాబాద్ ఫోన్: 45976
(Khan & Sons)

112438

సంపుటి 11 : సంచిక 298 * సికిందరాబాద్ 5—8—1971 గురువారం * 4 పేజీలు : 13 పైసలు

రాజ్యాంగం 24వ సవరణబిల్లుకు అత్యధిక మెజారిటీతో లోక్‌సభ ఆమోదం

ఏ సూత్రాన్ని అయినా సవరించేందుకు పార్లమెంటుకు తిరిగి అధికారం

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (యు.ఎన్.ఐ.-పి.టి.ఐ)

ప్రాథమిక హక్కులతోసహా రాజ్యాంగంలోని ఏభాగాన్నైనా సవరించేందుకు పార్లమెంటుకు గల హక్కును పునరుద్ధరిస్తూ లోక్‌సభ నేడు రాజ్యాంగం 24వ సవరణ బిల్లును 361 వోట్ల మెజారిటీతో ఆమోదించింది.

లోక్‌సభ ఈ బిల్లును ఆమోదించినవెంటనే అధికార కాంగ్రెస్, వామపక్ష పక్షాల సభ్యులు "ఇది ప్రజా విజయం" అంటూ సుదీర్ఘ హర్షధ్వానాలు చేసారు

బిల్లుకు అనుకూలంగా 364 వోట్లు వ్యతిరేకంగా 29 వోట్లు వచ్చాయి రాజ్యాంగ సవరణకు అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీతో బిల్లు ఆమోదించబడినట్లు స్పీకర్ ప్రకటించారు

స్వతంత్రపార్టీ సభ్యులు "సిగ్గు" "సిగ్గు" అని కేకలు వేసారు

ప్రాథమిక హక్కులను పార్లమెంటు సవరించకుండా సుప్రీం కోర్టు గోలక్‌నాథ్ కేసులో తీర్పు ఇచ్చిన దృష్ట్యా ఈ బిల్లు అవసరమైనదని న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్.ఆర్. గోఖలే అన్నారు ఇదే సుప్రీం కోర్టును ప్రతిఘటించడానికి ఉద్దేశించినది కాదని ఆయన అన్నారు [illegible] మైనదని ఆయన పేర్కొన్నారు. సుప్రీం కోర్టు గోలక్‌నాథ్ కేసులో ఇచ్చిన తీర్పును పునఃపరిశీలిస్తుందని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు

సార్వభౌమత్వ ప్రతి పదతిలోను పౌరుల ప్రాథమిక హక్కులను రక్షించేందుకు తమ ప్రభుత్వం చేసిన బాధ్యతను "తిరుగులేనిదని" ప్రధాని శ్రీమతి ఇందిర తమ ప్రసంగంలో పేర్కొన్నారు

"అంటే పార్లమెంటుకు రెండే సభలు గాని మూడవ సభ ఉండే ప్రసక్తిలేదని" ఆమె అన్నారు

ఆ సవరణపై అంశాలు విధించాలని ప్రభుత్వం భావించినపుడు కూడా, ఆ హక్కులను రద్దుచేయాలని అనుకోలేదని, అయితే ప్రజా ప్రయోజనాలకు ఈ హక్కులు అడ్డుగా నిలిచినపుడు ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మాత్రమే భావించినదని ఆమె పేర్కొన్నారు.

ప్రజలు ఈ బిల్లును వరోమెలరాయిగా భావిస్తారని ఆమె అన్నప్పుడు సభ్యులు బ్రహ్మాండంగా హర్షధ్వానాలు చేసారు

"మార్పుకోసం ప్రజలు ఇచ్చిన పిలుపును అంగీకరించడం ద్వారా మనం ప్రజాస్వామ్యత నంస్థలలో ప్రజలకు గల విశ్వాసాన్ని దృఢతరం చేస్తున్నాం"అని ఆమె అన్నారు

సభలో బిల్లును వ్యతిరేకించినవారి సంఖ్య చాలా స్వల్పంగాఉంది లోక్‌సభలో ఒక బిల్లుకు ఇంత గొప్ప మెజారిటీ ఇదివరకెన్నడూ లభించలేదు

బిల్లును సుప్రీంకోర్టు అభిప్రాయం కోసం నివేదించాలని శ్రీ వాజపేయి ప్రతిపాదించిన సవరణకు కేవలం 25 వోట్లు మాత్రమే లభించాయి.

బిల్లును ప్రజా అభిప్రాయ సేకరణకు నివేదించాలన్న సవరణపై మితవాద పార్టీలు వోటింగ్ పెట్టాలని కోరలేదు.

మెజారిటీకు రక్షణలు కల్పించిన రాజ్యాంగంలోని 368వ 29వ 80వ నిబంధనలను ఈబిల్లు పరిధి నుండి మినహాయించాలని ప్రొఫెసర్ ఆంటోని ప్రతిపాదించిన సవరణ కూడా వీగిపోయింది ఈ సవరణకు అనుకూలంగా 81 వోట్లు వ్యతిరేకంగా 282 వోట్లు వచ్చాయి.

ఆ సిద్ధాంతానికి సంబంధించిన ప్రాథమిక హక్కులను సవరించకుండా పార్లమెంటును నిరోధిస్తే అది ఆ సవరణలకే అనుకూలం మవుతుందని న్యాయశాఖ మంత్రి శ్రీ మోహనకుమార మంగళం అన్నారు.

రాజ్యాంగంలోని 19వ నిబంధనలో హామీ ఇచ్చిన వాక్స్వాతంత్ర్యం, స్వేచ్ఛగా సంచరించడం, మన్నగు హక్కుల విషయంలో పార్లమెంటు జోక్యంతినకూడదని నిరోధించడానికి ఉద్దేశ కమ్యూనిస్టు పార్టీల సభ్యులు ప్రతిపాదించిన సవరణలను వ్యతిరేకినూ ఆ యన పై విధంగా అన్నారు.

పార్లమెంటు అధికారానికి ఈ విధంగా అంచులు విధిస్తే, సమాజంలో ప్రస్తుత పరిస్థితి కొనసాగాలనే కోరికలు దానిని ఆసరాగా తీసుకుని అభ్యుదయకరమైన సామాజిక ఆర్థికచర్యలకు అడ్డంకులు వేసారని ఆయన అన్నారు.

అభిప్రాయ ప్రకటనకు 'హద్దూపద్దూ ఉండాలి'

విప్లవ రచయితల అరెస్టుపై హోమ్ మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 4

సోమవారంనాడు నగరంలో జరుగుతున్న వివిధ రచయితలను అరెస్టుచేసినట్టు హోమ్ శాఖా మంత్రి శ్రీ వెంగళరావు చెప్పుకున్నారు.

జ్వాలాముఖి నిఖిలేశ్వర్, వరవరరావు రాజులను ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంకింద అరెస్టుచేసి సెంట్రల్ జైలులో నిర్బంధించామనీ వారిపై గల ఆరోపణలు ఈ చట్టం ప్రకారం ఐదురోజులలో వారికి తెలియజేస్తామనీ వెంటనోజులలోగా అధ్యయిజరీ బోర్డుకు ఈ కేసులు నివేదిస్తామనీ హోమ్ శాఖామంత్రి నేడు విధానసభలో చెప్పారు.

ఈ విప్లవకవుల అరెస్టుపై శ్రీ బావి కాం గోపాలకృష్ణయ్య (పి.కె.) ప్రతిపాదించ దలచిన వాయిదా తీర్మానాలకు స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అనుమతి నిరాకరించారు.

వారటు లేకుండానే ఈ రచయితలను [illegible] నిజంకాదని హోమ్ మంత్రి అన్నారు.

శ్రీ బావికాం అంతకుముందు మాట్లాడుతూ, హఠాత్తుగా వారంటు లేకుండా అరెస్టుచేసి తీసుకొని పోయినందుకు వారి భార్యలు ఆందోళన పడుతున్నారని అన్నారు

దేశానికి స్వాతంత్ర్యం లభించినప్పటి నుండి అభ్యుదయ రచనలు చేసినందుకు రచయితలను ఈ విధంగా అరెస్టు చేయ

(మిగతా 8వ పేజీలో)

విప్లవ రచయితల విడుదలకై శాసన సభ్యుల విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 4

విప్లవ రచయితలు శ్రీయుతులు జ్వాలాముఖి, నిఖిలేశ్వర్, వరవరరావు అరెస్టును ఖండిస్తూ వారిని తక్షణమే విడుదల చేయాలని 11 మంది శాసన సభ్యులు నేడొక సంయుక్త ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

ఆ ప్రకటన ఈ విధంగా ఉన్నది: "వృత్తిరీత్యా ఉపాధ్యాయులు సాహిత్యాంగంలో విప్లవ భావాలను అనుసరిస్తున్న ముగ్గురు తెలుగు రచయితలను నగరంలో అరెస్టు చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. వారి పేరు శ్రీ జ్వాలాముఖి, శ్రీ నిఖిలేశ్వర్, శ్రీ వరవరరావు దేశంలోని సామాజిక, ఆర్థిక పరిస్థితులనుమార్చాలని ఒక రచయిత తన రచనద్వారా ఉద్బోధించిన మా లాగ ప్రజాస్వామిక ప్రభుత్వానికి వైరిత్వరాదు. పొరుగు రాజ్యాంగం హామీ ఇస్తున్నభావ ప్రకటనా స్వేచ్ఛను, ప్రజల వాణిని అణచివేయరాదు. ఈ రచయితలు తరగతిలో పాఠాలు చెప్పే ఉపాధ్యాయులుగా తిరిక వేళలో రచనా వ్యాసంగం చేపట్టినవారుగా మాకు పరిచితులు

"వారి హక్కులపై ప్రభుత్వం దాడి చేయడం ఏ విధంగాను సమర్థనీయంకాదు ఈ అధ్యాపక రచయితలను వెంటనే విడుదల చేయాలని. వారిపై బనిగిన అన్యాయాన్ని సవరించుకొని. వారు తమ జీవన మామూలుగా సాగించేటు చేయాలని ప్రభుత్వాన్ని మేము కోరుతున్నాము".

ఈ ప్రకటనపై శ్రీయుతులు వి. వి. రాఘవాచారి, గుంటూరు భావయ్య, సింగరాజు రామకృష్ణయ్య, వె వి కృష్ణారావు, పి. భుజంగరావు బద్రీవిశాల్ పితి, పూల సుబ్బయ్య, ఆర్. సత్యనారాయణరాజు, నలాఉద్దీన్ ఒలైసి, శ్రీమతి కె ఈశ్వరీ బాయి సంతకాలు చేసారు.

"గాభరా పడుతున్న ప్రభుత్వ చర్య"

ముద్రణ:-విప్లవ రచయితలను ప్రభు

(మిగతా 8వ పేజీలో)

మసీదు కూలి జరుగకుండా చూడటానికి హామీ

లోక్‌సభలో రక్షణమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్ మకుటం లేనిరాజుగా షేక్ ముజిబుర్ రెహమాన్‌ను ఉరితీయడానికి పాకిస్తాన్ సైనికనియంతలు చేసిన బెదరింపులు లోకసభ సభ్యులను ఎంతగా ఆందోళన పరిచినదో, ప్రధాన్యాన్ని కూడా అంతగా ఆందోళన పరచినన్నదని రక్షణ మంత్రి శ్రీ జగజీవన్ రామ్ నేడు లోకసభలో వెల్లడించారు

షేక్ ముజిబుర్ రహమాన్‌కు ఎటువంటి జరుగకుండా చూడటానికి పాక్ ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడానికి గాను భారత ప్రభుత్వం వివిధ ప్రపంచ దేశాలద్వారా కృషి చేస్తూనే ఉన్నదని కూడా మంత్రి చెప్పారు.

బడ్జెట్‌పై ఆర్థిక మంత్రి సంతకం లేనందుకు కౌన్సిల్‌లో అభ్యంతరం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 4

ఇటీవల రాష్ట్ర విధాన పరిషత్‌లో [illegible] పెట్టిన [illegible] సంవత్సరపు బడ్జెట్‌పై ఆర్థిక మంత్రి సంతకం లేదని అందువల్ల [illegible] సభలో చర్చ జరుపరాదని శ్రీ ఉపాధ్యాయ రామరాజు నేడు అభ్యంతరం చెప్పారు

బడ్జెట్ చట్టం, లోక్ సభ నియమావళిలోని 369(1) సూత్రం ప్రకారం బడ్జెట్‌పై ఆర్థిక మంత్రి సంతకం చేయకపోతే అది ప్రమాణికం కాదు, అధికారం సక్రమించదని శ్రీ రాజు వాదించారు

యాహ్యాఖాన్ బెదరింపు

కరాచి, ఆగస్టు 4 (ఎ.పి.పి)

తూర్పు పాకిస్తాన్‌పై ఎవరైనా దురాక్రమణ జరిపితే పాకిస్తాన్ యుద్ధానికి తలపడగలదని పాక్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ ప్రకటించారు.

ప్రత్యేక రాష్ట్రవాదాన్ని విమర్శిస్తూ ప్రజాసమితి తీర్మానించాలని షరతు

చర్చలకై చెన్నారెడ్డి సర్వాధికారం పొందితేనే సంప్రదింపులని ముఖ్యమంత్రి స్పష్టంచేసిన సూచన

(ఆంధ్రభూమి విలేకరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 4

తెలంగాణా ప్రజాసమితి నాయకులు డాక్టర్ ఎం చెన్నారెడ్డిలో చర్చలకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మూడు షరతులు విధించినట్టు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇటీవల ఢిల్లీ వచ్చినప్పుడు కేంద్ర నాయకులతో చర్చలు జరిపి ఇలా చేసినట్టు తెలుస్తున్నది

ప్రత్యేక తెలంగాణా కోర్కెను ఉపసంహరించుకుంటూ ప్రజాసమితి ఒక తీర్మానం చేయాలని. ప్రజాసమితి తరపున ముఖ్యమంత్రితో చర్చలకు డాక్టర్ చెన్నారెడ్డికి అధికారమివ్వాలని మరో తీర్మానం చేయాలని, శ్రీ బ్రహ్మానందరెడ్డి-చెన్నారెడ్డి చర్చలలో కుదిరిన ఒప్పందానికి కట్టుబడి ఉండడానికి ప్రజాసమితి అంగీకరించాలని ముఖ్యమంత్రి షరతులు విధించినట్టు తెలుస్తున్నది

దేశీయ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ కె సి పంత్‌తో చర్చలు జరిపినప్పుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి, తెలంగాణా సమస్యపై సామరస్యపూర్వక పరిష్కారానికి యీ షరతులు ఎంతో అవసరమని వివరించి చెప్పినట్టు తెలుస్తున్నది.

తెలంగాణా సమస్యపై కాకు కుదుర్చుకునే ప్రయత్నాలకు డాక్టర్ చెన్నారెడ్డి అనుయాయులు ఎంతమంది కట్టుబడి ఉంటారు. ఆయన అనుయాయులకు ఎంత మందికి దానినిగూర్చి నచ్చచెప్పగలడు అని ముఖ్యమంత్రి గత సోమవారం విధానసభలో జరిపిన చర్చలలో అన్నారు. అర్థాంతర ఎన్నికలకుముందు సమస్యా పరిష్కారానికి గాను ప్రధాని మూ తాలను డాక్టర్ చెన్నారెడ్డి అడిగారు కాని వాటిని ప్రజాసమితి తిరస్కరించినది అంటువంటి రకరకాల తీర్మానాలు అవసరమని శ్రీ బ్రహ్మానందరెడ్డి స్పష్టీకరించినట్టు కూడా తెలుస్తున్నది.

డాక్టర్ చెన్నారెడ్డి శుక్రవారంనాడు హైదరాబాదు బయలుదేరే ముందుగా ప్రధాని ఇందిరాగాంధీని కలుసుకుని కలుసుకుని చర్చలు జరుపగలరని తెలుస్తున్నది.

నాన్‌ముల్కీ డిప్యూటీ రిజిస్ట్రార్ కొనసాగింపు: హైకోర్టులో రిట్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 4

తెలంగాణా ప్రాంతంలోని సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ పదవులలో ఉన్న నాన్ ముల్కీలను తొలగించి వారి స్థానాలు తెలంగాణా ప్రాంతానికి చెందిన సీనియర్ సహకార సిబ్బందిని నియమించాలని కోరుతూ వచ్చిన రిట్ పిటిషన్లను ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ఆగస్టు 2న విచారణకు స్వీకరించింది

తెలంగాణా ఉద్యోగాలలో నాన్‌ముల్కీలను ఎందుకు కొనసాగిస్తున్నారో కారణాలు తెలపాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసు కూడా జారీ చేసింది.

పోచంపాడు ప్రాజెక్టు వ్యయపు అంచనాలో 90 కోట్లు పెరుగుదల

కాలువనీడవి 123 మైళ్ళకు పెంచవలసివచ్చినట్టు మంత్రి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 4 (యు. ఎన్. ఐ)

[illegible] 20 [illegible] మూడు [illegible] పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణ వ్యయపు అంచనా 90 కోట్లకు పెరుగవచ్చునని ఇరిగేషన్ మంత్రి శ్రీ కేలం నిద్దారెడ్డి నేడు విధానసభలో వెల్లడించారు

29.25 కోట్ల మేరకు ప్రజాపనుల వ్యయం అంచనా ఇటీవలి ఈ ప్రాజెక్టు నిర్మాణం అయిదవ ప్రణాళిక ఆఖరుకల అయిపోవచ్చు.

ఇప్పటి 47,100 ఎకరాలు ప్రాజెక్టు క్రింద సాగునీరివ్వబడ్డాయి 19 [illegible] రెండు లక్షల ఎకరాలకు ఈ ప్రాజెక్టు ద్వారా నీరు అందుతుంది

నిర్మాణ వ్యయపుటంచనా మూడురెట్లు పెరగడానికి కారణం వివరిస్తూ కాలువను 76 మైళ్ళదాకా తవ్వకపోతే 5.7 లక్షల ఎకరాలకు నీరు అంద జేయవచ్చునని భావించారని ఇప్పుడు అంత భూమికి నీరు అందజేయాలంటే 123 మైళ్ళ పొడవు దాకా కాలువను తీయవలసి ఉంటుందని తెలిందని మంత్రి చెప్పారు

నిర్మాణ వస్తువులు గి వ్యయం పెరుగడంవల్ల పూర్వం నిర్ణయించిన ఆనకట్ట నిర్మాణంలెక్కలుకూడా పెరిగి పోయాయని ఆయన అన్నారు

[illegible] కోట్ల ప్రజాకాకా కేటాయింపుగాక తెలంగాణ అదనపు నిధులనుండి 6 కోట్లు కేంద్ర ప్రభుత్వం ప్రజాకేతర నిధుల నుండి 3 కోట్లు వచ్చాయని మంత్రి తెలిపారు

నల్లగొండ జిల్లారు కాలువ విస్తరణకై అభ్యర్థన

అనావృష్టి ఆపద నివారణకుగాను పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రత్యేక కార్యక్రమంగా స్వీకరించి తెలంగాణలో బాగా వెనుకబడి ఉన్న నల్లగొండ వంటి జిల్లాలకు ప్రాజెక్టు కాలువలను విస్తరించాలని ఆదివార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సి. గోవర్ధనరెడ్డి అభ్యర్థించినట్టు ఆంధ్రభూమి విలేకరి తెలుపుతున్నారు

మోదట పోచంపాడు ప్రాజెక్టుకు రూపకల్పన చేసినప్పుడు తెలంగాణ తొమ్మిది జిల్లాలలోని నీటిపారుదల ప్రాంతాలకు నీరు సరఫరా చేయగలనని ఆయన గుర్తు చేశారు

[illegible] ఎగువ కాలువ కె. సి. కెనాలు అనావృష్టి ప్రాంతాల నీటి అవసరాలు తీర్చడానికి నిర్మించినందువల్ల ఆయా ప్రాంతాలవారికి అవి పర్యవసానంగా ఉన్నాయని ఆయన వివరించారు.

శ్రీ గోవర్ధనరెడ్డి చేసిన సూచన సంకేతికంగా ఆచరణ సాధ్యమేనని అయితే అందుకు పాలసీ నిర్ణయం తీసుకోవలసి ఉంటుందనిమంత్రి శ్రీ నిద్దారెడ్డి అన్నారు.

ప్రపంచ బ్యాంకు ఇచ్చే 10.25 కోట్ల రుణ [illegible] భారత ప్రభుత్వం ద్వారా అందజేయగలదని శ్రీ సి. వి. కె రావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు

నిధులు అందుబాటులో ఉండి ప్రాజెక్టు తొలిదశ అయిదవ ప్రణాళిక ఆఖరుకల్లా పూర్తి కాగలదని ఆయనఅన్నారు,

యెమెన్ మంత్రి వర్గం రాజీనామా

కైరో ఆగస్టు 4 (ఎ ఎఫ్ పి)

దక్షిణ యెమెన్ మంత్రి వర్గం రాజీనామా చేసినట్టు కైరో రేడియో తెలిపినది.

రాష్ట్ర విభజన జరగదని ప్రధానితో చెప్పినట్టు ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 4

ప్రజలందరి అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర సమగ్రతను పరిరక్షించ వలసిన ఆవశ్యకతను గుర్తించి సిర్మోహమాటంగా ఢిల్లీలో తన అభిప్రాయాలు తెలియ చేసినట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర విధాన సభలో చెప్పారు

ఆ కమిటీ ముసాయిదా రిపోర్టులో శ్రీ వి వి రాఘవాచారి ప్రస్తావించిన సమాధానం ఏమిటో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో దాచకుండా, చర్చలు జరిపామని ముఖ్యమంత్రి చెప్పారు

రాష్ట్రంలో పర్యావరణం వల్ల పంటలు సాగు చేయలేకపోతున్నారని కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలని విధానాని కోరినట్టు కూడా ముఖ్యమంత్రి చెప్పారు

ముఖ్యమంత్రి తరపున చెప్పినది ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ ఆమె శ్రీ వి రామారావు అన్నారు.

ముఖ్యమంత్రి యీ సమస్యను తెలివిగా తన కోణాలను రీతి పరిణామాలను తెలుసుకోవాలని రాష్ట్ర ప్రజలు అదుర్దాలో ఎదురు చూస్తున్నారని శ్రీ రాఘవాచారి అన్నారు.

చైనా కూడా సుముఖంగా ఉంటే సంబంధాల మెరుగుదలకు యత్నం

ప్రభుత్వ వైఖరిపై విదేశాంగ మంత్రి స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 4 (పి. టి. ఐ) (యు.ఎన్.ఐ)

చైనాతో సంబంధాల మెరుగుదలకు కృషిచేసాగిస్తామనీ అయితే చైనా కూడా సముఖంగాఉండే తప్పనిసరి పరిస్థితి ఏర్పడిందనీ విదేశాంగమంత్రి స్వరణ సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

చైనాపట్ల భారతదేశాంగశాఖ 'సరళ వైఖరిని'అవలంబిస్తున్నదనీ పేర్కొంటూ, చర్చలు పొరుగు దేశాలతో [illegible] ఇప్పటికైనా [illegible] ప్రయత్నాలు [illegible] మోడ్ ప్రయత్నంగా ప్రకటించి చెప్పారు

భారత, చైనాలమధ్య సత్సంబంధాలు నెలకొల్పడానికి కూడా మనం వ్యతిరేకంకాదనీ, పెకింగ్‌నుండి సమాధానమివ్వడానికి అనువైన పరిస్థితి కల్పించడానికి కూడా సిద్ధమేనని స్వరణ్ సింగ్ చెప్పారు.

ఇతర దేశాలలోని మనదౌత్యాధికారులలో కూడా ప్రజాప్రతినిధులు మామూలు సంబంధాలు పెట్టుకుంటున్నారనీ, ఇతర దేశాల ప్రతినిధులపట్ల ప్రదర్శిస్తున్నదే మన ప్రతినిధులపట్ల కూడా హృద్భావపూర్వకమైన వైఖరే ప్రదర్శిస్తున్నారనీ శ్రీ ఎస్ ఎస్ మిశ్రా ప్రశ్నకు సమాధానమిస్తూ స్వరణ్ సింగ్ చెప్పారు.

'సహజంగా ఉద్యోగుల భారతీయులతో సంబంధాలను ఏర్పాటుచేసుకోవలసినదనీ మామూలు ప్రజలతో వ్యవహరించేటప్పుడు వారిపట్ల కూడా సహృద్భావపూర్వకమైన వైఖరే తీసుకోవాలనీ చైనా తనదేశంలో పరిస్థితులకు అదేరీతి జారీచేసినట్టు పెకింగ్‌నుండి సమాచారంలేదనీ, అయితే పెకింగ్ నుండి మాత్రం మనకమిషన్ అవిష్కరణ తెలిసినదనీ మంత్రి వివరించారు.

చైనాతో సత్సంబంధాల ఏర్పాటుకు అనువైన వాతావరణాన్ని సృష్టించడానికి ఏ భారతీయుడైనా యత్నిస్తే ప్రభుత్వ వైఖరి ఎలా ఉంటుందని ఆ సందర్భంలో అడిగారు

సభ్యులు ఆ విధంగా యత్నించతలిస్తే యత్నించవచ్చు, దానికి తమ అభ్యంతరమేమీలేదనీ శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు,

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ఎస్. ఎమ్. ఆర్ కార్మికుల తొలగింపు

విధాన సభలో ప్రతిపక్షాల విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 4

ఎస్ ఎమ్ ఆర్ (రామిరెడ్డి మజ్దూర్ రోల్స్) కార్మికులను పెద్ద ఎత్తున తొలగిస్తున్నందుకు నేడు విధానసభలో ప్రతిపక్ష సభ్యులు విద్యుచ్ఛక్తి బోర్డును తీవ్రంగా విమర్శించారు

శ్రీయుతులు బద్రీవిశాల్ పితి, టి అంజయ్య, ఎస్ రాఘవరెడ్డి, సి హెచ్ రాజేశ్వరరావు, సి. వి. కె రావు ఈ విషయమై సావధాన తీర్మానాన్ని ప్రతిపాదించారు తొలగించిన ఎస్. ఎమ్ ఆర్ కార్మికులను తిరిగి పనిలోనికి తీసుకొని వలసిందిగా బోర్డును ఆదేశించాలని పిరి తీర్మానంలో పిఠ్ఠత్వాన్ని కోరారు

తీర్మానంపై చర్చకు కార్యమంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి రాయుడు ఒక ప్రకటనచేస్తూ [illegible] లో రాష్ట్రంలో మొత్తం ఎస్ ఎమ్ ఆర్ కార్మికుల సంఖ్య 12,000 అనీ, ఈ సంవత్సరంలో పిలిలోనుండి 8000మందిని తొలగించారు ఆ తరువాత నగర విభాగంలో ఎస్ 400 మందిని తొలగించారని అన్నారు సరుకులు లేనందువల్ల తొలగింపు అవసరమైనదని ఆయన అన్నారు

ఎస్ ఎమ్. ఆర్ కార్మికులు సాధారణంగా నెలజీతంలేని కార్మికులని. వీరిలో చాలా మందికి సంపత్కరంలేదు సరిగా మాత్రమే ఉన్నదని. పారిశ్రామిక వివాదాల చట్టం నిబంధనల పాటించకుండా ఇచ్చి నంగా జరుగుతున్నదనీ శ్రీ కృష్ణమూర్తి నాయుడు అన్నారు

తొలగించిన ఎస్ ఎమ్ ఆర్ కార్మికులందరినీ విద్యుచ్ఛక్తిబోర్డు తీసుకొనవచ్చునని, తొలగించడానికి సరైన కారణమే లేదని శ్రీ పి తి వాదించారు బోర్డు అనేక నూతన పథకాలను చేపడుతున్నది తీసుకోతొలగించిన వారందరినీ పనిలోనికి తీసుకొనవచ్చునని శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి అన్నారు అసెంబ్లీ ఎమ్ ఆర్.పద్మతో పాటుగలసి దీన్ని పూర్తిగా రద్దుచేయాలని. ఈ పనులపై కార్మికులకు అప్పగించే కొన్ని పాక్కులు అప్పగించకుండా పోటున్నాయని శ్రీ సి. వి. కె రావు అన్నారు

నిధుల కొరత అనే వాదన సాంఘిక న్యాయం విగతి విధానాలకు విరుద్ధమైనదని డాక్టర్ టి. వి. ఎస్. చంద్రశేఖరరావు అన్నారు.

బంగ్లా దేశ్‌ను గుర్తించటం హానికరం

హిందూ మహాసభ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (పి టి ఐ)

మనదేశంలో కూడా వేర్పాటు వాదులు, ఉగ్రవాదులు సభ్యులు కార్యకలాపాలు చేయకుండా దారి తీసుకుని బాంగ్లాదేశ్‌ను గుర్తించాలని సూచనను వ్యతిరేకిస్తున్నారని హిందూ మహాసభ నాయకుడు బజరంగలాల్ బజేస్ నిన్న కాశ్మీరు చెప్పారు

ప్రజలు ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న పెద్దలను దేశం నుండి బహిష్కరించాలని విజ్ఞప్తి చేసారు హిందూ మహాసభ నిన్న కమిటీపై తీర్మానం చేసినది.

వైసెస్సు లేకుండా ఆయుధాలు తయారు చేసేముతా అరెసు

బిగుంపేట్: ఆగస్టు 4 (పి టి ఐ)

లైసెన్సు లేకుండా తుపాకులు తయారు చేస్తున్నారని ఒక ముఠాను పోలీసులు ఇక్కడ అరెస్టు చేసారు.

విజ్ఞప్తి

న్యూస్‌ప్రింట్ కొరత కారణంగా 4 పేజీలతో "ఆంధ్రభూమి" వెలువరించవలసిన అనివార్య పరిస్థితి ఏర్పడింది: కొద్ది రోజులలోనే యథాప్రకారం 6 పేజీలతో పత్రిక వెలువడుతుంది ఆదివారాలు వివిధ వ్యాసావళికూడా ఉండదు. తాత్కాలిక అసౌకర్యాన్ని మన్నించి ఆదరించవలసిందని పాఠకులకూ. ప్రకటనదారులకూ, అభిమానులకూ మా వినయ పూర్వక విజ్ఞప్తి.

మేనేజ్‌మెంటు
"ఆంధ్రభూమి"

పంచాంగం

గురువారం ఆగస్టు 5

స్వస్తిశ్రీ చాంద్రమాన విరోధికృత్ నామ సంవత్సర, శ్రావణ శుక్ల చతుర్దశి రాత్రి గం 8.40 నిం॥ల వరకు తదుపరి పూర్ణిమ పూర్వాషాఢ ఉదయం గం 9-2 నిం॥ల తర్వాత ఉత్తరాషాఢ, వర్జ్యం సాయంత్రం గం 4.59 నిం॥ల నుండి 6-30 నిం॥ల వరకు

ఉదయము ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు, స్పెక్యులేషన్‌కు క్రీడారంగ సంబంధ విషయములకు, వ్యాపారసంబంధ విషయములకు గృహప్రవేశ యందు మారుట్లకు శుభము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకు గృహములు భూములు కొనుగోలు చేయుటకు ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు, స్పెక్యులేషన్‌కు బహిరంగ సభలకు శుభము

వ్యాపార రంగము: వెండిబంగారములు సాతులు పేర్లరర పొత్తును నూనెలు నూనెగింజలు, ప్రతి, జనవసార, యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

గురువారం, 5 ఆగస్టు 1971

సమ్మె చేసిన వాన- సంఘవిద్రోహుల బెడద

అదనులో కురియవలసిన వానలు సమ్మె చేశాయి;- మన రాష్ట్రం వ్యవసాయరంగంలో విచారం అలముకుంది;- రైతుల గుండెలూ, నాటువేసిన పొలాలూ, ఎండిపోతున్నవి;- కొన్ని ప్రాంతాలలో నాట్లు పడలేదు.

పరిస్థితిని ఆకళించుకున్న రాష్ట్ర ప్రభుత్వం తన కర్తవ్యాన్ని నెరవేర్చడానికి సన్నాహాలు చేసున్నది;- మొత్తం పరిస్థితిని సింహావలోకనం చేస్తూ, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు మొన్న విధాననభలో ప్రసంగించారు;- బాధపడుతున్న రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయం చేస్తుందన్నారు;- కార్యక్రమాలు వివరాలు తెలియచేశారు:- వాటి ఖర్చులకు వస్తుతాసికి రెండుకోట్ల రూపాయలు మంజూరు చేశారట;- అవసరమైన ప్రాంతాలలో, స్థానిక, పరిస్థితులను గమనించి, రైతులను ఆదుకునే పథకాలు వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్లకు తాఖీదులు పంపించారట:- సహాయం రెండు విధాలు:- రైతులనుండి పన్నులు వేయవలసిన రుణాల, శిసుల విషయంలో నిర్బంధం ఉండదు:- స్తోమత ఉన్న రైతులు ఇస్తే తీసుకుంటారు;- అర్హతలను పదిలేస్తారు:- అదొక సహాయం;- సహాయకార్యక్రమాలు ప్రారంభించి డబ్బు ఖర్చు పెడతారు;- అది రెండవ సహాయం:-ఇంకొక పరోక్ష సహాయాన్నికూడా ముఖ్యమంత్రి తెలియచేశారు:- వ్యవసాయం పనులకు వినియోగమయే రేటు హెచ్చింపు రద్దు చేశారు

అంతవరకూ బాగుంది;- వెంటనే సహాయకార్యక్రమం ప్రారంభించిన ప్రభుత్వాన్నీ ముఖ్యమంత్రిగారినీ, మనసారా అందరూ అభినందించాలి.

ఐతే, దాపురించిన అసాధారణ పరిస్థితిలో అర్థంకాని విషయాలు చాలా ఉన్నాయి;- వచ్చే రెండు వారాలలోగా వానలు కురియకపోతే రాష్ట్రంలో కరువు తాండవించే ప్రమాదం ఉందన్నారు ముఖ్యమంత్రి. ఇప్పటికే కరువు అంకురించినట్టు ఆయన ప్రవచనం ధ్వనించింది.

నాట్ల సమయంలో వానపడలేదు:- అంచేత రాబోయే పంట దెబ్బ తింటుంది;- అంతేగాని, వాన పడని మరుక్షణంనుండీ కరువు ప్రారంభవుతుందా?- అర్థంలేని మాట.

నేటినుండీ కరువు ఏర్పడితే;- అదికేవలం మానవ కల్పితం;- రాష్ట్రంలో బియ్యం నిల్వలు లేవా?- సమృద్ధిగా ఉన్నాయని అందరికీ తెలుసును:- నరుకు విడుదల కావడంలేదని మిల్లర్లు నిన్నటి వరకూ గోలచేశారు- ఎగుమతులను అనుమతించాలన్నారు;- ప్రభుత్వం సరేనంది:- నిల్వలలో కొంతభాగం ఇతర రాష్ట్రాలకు తరలించడానికి సమ్మతించింది;- సక్రమ రవాణాలూ అక్రమరవాణాలూ జోరుగా కొనసాగాయి:- చాటుమాటు రవాణాలే ఎక్కువ;- అమధ్య ప్రభుత్వోద్యోగులు 56 రోజులసమ్మె చేసినప్పుడు దొంగ రవాణాలను అటకాయించే తనిఖీకేంద్రాలు విశ్రాంతితీసుకున్నాయి:- ఆ రోజుల్లో లెక్కదొరకనన్ని బియ్యంలారీలు నిరాఘాటంగా సరిహద్దులు దాటిపోయాయి, తనిఖీ కేంద్రాల ఉద్యోగులు సమ్మెను తలుచుకుని విచారించారు:- చాటుగా సరకు చేరవేసే ప్రతిలారీమీదా నదరు ఉద్యోగులు ప్రవేటుగా "జిజియా వన్ను" విధించేవారు:- సమ్మె మూలాన నదరు జిజియావన్ను తమ జేబులోకి రాకండా, పారిపోయినందుకు చాలా బాధపడ్డారు;- ఇలాంటి విషయాలు పూర్తిగా అసత్యమని ఖండించే వారందరికీ అవి అక్షరాల నిజమని తెలుసును.

అలాగే "బియ్యం ఎగుమతుల" రాజకీయాలు రహస్యంగా నడిచాయన్న సంగతీ, వివరాలూ, తెలిసిన జ్ఞానులున్నారు;- ఉన్నత పీఠాలవారి శుభాశీస్సులతో వందల టన్నుల బియ్యం మనదగ్గర సెలవు తీసుకుని యితర రాష్ట్రాలకు పోయిగా వలస వెళ్లింది:- కంటితో చూసినవాళ్లు కూడా రుజువుచెయ్యలేనంత గడసరితనంతో పారిపోయింది

ఐనా పరవాలేదు;- దక్షిణభారతానికి ఆంధ్రప్రదేశం ధాన్యాగారం:- వానలూ వరదలూ ఉధృతంగావచ్చి, మూడేళ్ళనుండి వంటలు దెబ్బతిన్నాయి:- నిజమేగాని, రాష్ట్ర ప్రజల అవసరాల మేరకు ఉత్పత్తి జరిగింది: నన్నకారురైతులు వంట నిల్వచేయలేదు:- ధాన్యం చేతికందిన వెంటనే అమ్మివేస్తారు;- ఎవరికి?- రుణదాతలకు:- కాని, నరుకుమాత్రం మార్కెటుకురాదు;- చిన్నరైతుల నుండి సేకరించి, దాచివేసే వ్యాపారులూ, భారీ భూస్వాములూ, మిల్లర్లూ ఉన్నారు:- వారందరూ కలిసి ఎంత ప్రచారం చేసినా, ప్రభుత్వ శాసనాలు తమను వేధిస్తున్నాయని అహరహమూనగారా మ్రోగించినా, పాలకవర్గాలకూ, వారికి ఉన్న చెలిమి ఆదర్శవంతమైనది;- అందరూ కలిసి "తిలతండుల న్యాయం"గా వ్యవహరిస్తారు;- ఇలాంటివన్నీ బహిరంగ రహస్యాలు.

ఖామందుల దగ్గరా, మార్కెటులోనూ, సమృద్ధిగా నిల్వలున్నాయి;- ఇవాళ నాట్లు ఎండిపోయి, రాబోయేవంట దెబ్బతింటే, సన్నకారు రైతులూ, సామాన్య, మధ్యతరగతుల కొనుగోలుదారులూ యాతన అనుభవిస్తారు

కరువు ఎందుకు రావాలి?- రానక్కరలేదు;- ఐనా వస్తుందంటున్నారు;- అంటే మానవకల్పితమైన కరువువస్తుందని అర్థం.

అందుకే మార్కెటులో బియ్యం ధరలు అమాంతం పెరిగాయి.

వానచినుకు పడలేదనీ పొలాల్లో నారు ఎండిపోయిందనీ, తెలిసిన వెంటనే వ్యాపారులు ధరలు పెంచేశారు;- నేటి నిల్వలు వెనుకటి వంటల బాపతువి;- వాటి ధరు పెంచడం సంఘవిద్రోహ చర్యకాదా?

కరువు ఎందుకు రావాలి?- నిజంగా వసే పూర్తి బాధ్యత ప్రభుత్వానిది

ఇంకొక అద్భుతాన్ని వివరించాలి:- దేశంలో "శ్యామల విప్లవం" వచ్చిందని కేంద్ర ప్రభుత్వం హామీయిచ్చింది;- దేశంలో వరి వండించే భూకమతాలు 250 లక్షలున్నాయి;- వాటిని యింకా చీల్చి భూస్వామ్య సంస్కరణలు పూర్తి చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది:- వ్యవసాయంలో అధునాతన విధానాలనూ, సమృద్ధిగా ఎరువుల వాడకాన్ని ప్రచారం చేస్తున్న ప్రభుత్వం, భూకమతాలను యింకా చీల్చితే: చిన్నరైతుల సంఖ్య పెరిగి ఉత్పత్తి దిగజారుతుంది:- నవీన ప్రక్రియలను అనుసరించడానికీ, ఎరువులను భారీగా వినియోగించడానికి చిన్న రైతులకు స్తోమత ఉండదు:- ప్రభుత్వమే ధన సహాయాన్ని అందించాలి;- అలా సహాయం అందిస్తున్న కొలదీ బియ్యం ధర పెరుగుతుంది:- పెట్టుబడి, ప్రొక్యూర్‌మెంటూ, రెండింటినీ ప్రభుత్వమే చేబట్టాలి;- అన్నీ చేస్తే, రైతుకు కిట్టుబాటైన "ధర" చెల్లించాలి;- చివరకు అధిక వ్యయభారాన్నంతటినీ పన్నుల రూపేణా భరించవలసినది ప్రజలు:- ఇలాంటి విధానాన్నే అనుసరించి, జపాన్ ప్రభుత్వం చేతులు కాల్చుకుంది; బియ్యం నిల్వలు పేరుకుపోయాయిగాని ధర యింకా యింకా హెచ్చుతున్నది.ప్రజల కొనుగోలుశక్తిని అధిగమించింది

అదొకరకం కరువు

ఇక్కడ మన రాష్ట్రంలో పరిస్థితులు విచిత్రంగా తయారయాయి;- ఉత్పత్తి హెచ్చింది,- నిల్వలున్నాయి;- ఐనా కరువు వస్తుందంటున్నారు.

కేంద్ర ప్రభుత్వం వ్యవసాయశాఖవారి 1970/71 వార్షిక నివేదికలో ఆహారధాన్యాల ఉత్పత్తి ఎంతో ఆశాజనకంగా, జోరుగా కొనసాగుతున్నట్లు అధికారికంగాప్రాశారు;-1969/71సంవత్సరంలో పరివంట 404 లక్షల టన్నులకు చేరుకుందట:- 1970/71లో ఇంకా ఆరున్నర శాతం పెరుగుతుందని అంచనావేశారు;- ప్రభుత్వం అంచనాలు సాధారణంగా తక్కువ ఉంటాయి;- ఎక్కువ వండినా, తక్కువ వండిందని చెప్పడం యుగయుగాలనుండి భూస్వాములకు రివాజు:- మహిళామణుల వయస్సూ, రైతులవంట లెక్కలూ సర్వదా తక్కువుంటాయి.

మనరాష్ట్రంలో ప్రసుతం వానలు కురియక: రాబోయేవంట దెబ్బతింటుందనుకుందాము;- ఐనాకరువుఎందుకురావాలి? కేంద్రం దగ్గిర నిల్వలున్నాయి:- రాష్ట్రప్రభుత్వం దగ్గిరకూడా ఉన్నాయి;- అంచనాలకు దొరకని ప్రయివేటు నిల్వాలు సరేసరి.

అంతేకాక, వరి వండించే రాష్ట్రం మనదొక్కటేకాదు;- దేశంలోని తొమ్మిది రాష్ట్రాలలో వరి వండుతుంది;- ఒకవేళ యిక్కడ కొరత ఏర్పడితే ఆరాష్ట్రాలు సహాయంచేసి తీరాలి.

కరువుఅంటే నిల్వల కొరత కాదు;- ప్రభుత్వం బహుశా రెండు అర్థాలలో కరువు అనేమాటను వినియోగిసున్నది;- ముందే ప్రచారం జరిగింది కనుక, మార్కెటులో ధరలు పెరుగుతాయి:- వ్యవసాయరంగం స్థంభించిపోయిందికనుక అత్యధికశాతం రైతులూ ఆరంగంమీద ఆధారపడిన యితర వృత్తుల అర్హులూ ఉపాధిలేక అలమటిస్తారు;- ఇది కాటకం కాదు;- గ్రామీణ నిరుద్యోగం పెరిగి అర్జనలేక, కొనుగోలు శక్తిలేక గ్రామీణులు కరువుబాధకు గురి అవుతారు;- వారికి ఉపాధి కల్పించడం ప్రభుత్వకర్తవ్యం;- వారికి పనులు చూపించే కార్యక్రమాలను అమలు చేసినా, చాటుమాటు బియ్యం నిల్వలు బయటకు రావాలి;- బియ్యంధరలు దిగిరావాలి:- నమ్మెచేసిన వానతోపాటు సంఘ విద్రోహవర్గాలు ప్రజానీకాన్ని పీడించకుండా ప్రభుత్వం జాగరూకత వహించాలి,

సంఘవిద్రోహుల అణచివేత పేరుతో బెంగాల్‌లో పజా హక్కుల భంగం

మార్క్సిస్టు నాయకుని ఆరోపణ

కొచ్చిన్, ఆగస్టు 4 (యు ఎన్ ఐ)

పశ్చిమ బెంగాల్‌లో సంఘ విద్రోహ శక్తులను అణచివేతపేరుతో అధికారులు పజల ప్రజాస్వామిక హక్కులకు భంగం కల్గిస్తున్నారనీ ఈ విధానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడనాడనంతవరకు పశ్చిమబెంగాల్‌లో శాంతియుతవాతావరణం ఏర్పడి అవకాశంలేదనీ సీపీఎంలో కమ్యూనిస్టు మార్క్సిస్టువర్గం డిప్యూటీ నాయకుడు శ్రీ సమర్ ముఖర్జీ సన్నిహిత అన్నారు

కేంద్రమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రే ఏర్పాటుచేసిన అఖిలపార్టీ సమావేశంలో పాల్గొన్న 26పార్టీలలో అధికార కాంగ్రెస్ మితవాద కమ్యూనిస్టుపార్టీలు మినహా మిగిలిన అన్నిపార్టీలూ పశ్చిమబెంగాల్‌లో శాంతి స్థిరతలు కొరవడడానికి ప్రభుత్వానిదే బాధ్యత అని చెప్పారని శ్రీ ముఖర్జీ ఉక్కిడ పత్రికా విలేకరులతో చెప్పారు

కేంద్రప్రభుత్వము, కేంద్ర నేరపరిశోధకశాఖ అమెరికా ప్రభుత్వ గూఢచార శాఖల పార్టీబాక్ ప్రమేయ నాయకుడు శ్రీ హేమంతకుమార్ బసునూ నక్సలైట్ అనికి ఇతర రాజకీయనాయకులు రాజకీయ కార్యకర్తల హత్యల విషయంలో లాలూచీపడ్డాయని ఆయన ఆరోపించారు

వచ్చేనెల సంజీవయ్య కాశ్మీర్ సందర్శన

న్యూఢిల్లీ ఆగస్టు 4 పి టి ఐ

అధికార కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య వచ్చే సెప్టెంబరు మాసంలో కాశ్మీర్ సందర్శిస్తారు

సి. ఐ. ఎ. అధ్వర్యాన లావోస్‌లో కిరాయి సైనికుల చర్యలు

అమెరికా సెనేట్ విదేశీ వ్యవహారాల కమిటీకి అందజేసిన నివేదికలో వెలడి

వాషింగ్టన్, ఆగస్టు 4 (యు.ఎన్ ఐ)

లావోస్‌లో ఇంకా కమ్యూనిస్టేతర శక్తుల పంతానికి భూభాగంలో అమెరికా బలాన్ని కాపాడే సమితం సి. ఐ. ఎ అధ్వర్యాన 30వేలమంది కిరాయి సైనికులు సైనిక చర్యలలో పాల్గొంటూన్నారనే విషయం సెనేట్ విదేశీ వ్యవహారాల ఉపసంఘ పరిశీలనకు దృష్టిపెట్టించిన నివేదికద్వారా తెలుపబడింది

ఇండోచైనా వ్యవహారాలు పూర్తిగా తెలిసిన జేకే లావెస్టీన్ రిచర్‌మూసి ఇటీవల లావోస్ సందర్శించిన వైతంగా ఆ నివేదికను చివరకు నిన్నప్రచురించారు

ఆ సైనికుల కింద గత సంవత్సరం 2840 లక్షల డాలర్లు ఖర్చుకాగా ఈ సంవత్సరం 874 లక్షల డాలర్లు ఖర్చు అయినది. తన సైనికులసంఖ్య చాలాతక్కువని ఇంతవరకూ అమెరికా ప్రభుత్వం వాదిస్తూ వచ్చినది. లావోస్‌లో అమెరికా సైనికచర్యలు ప్రారంభించినప్పుడు కేటాయించిన మొత్తానికి ఈ మొత్తం 2రెట్లు రేటు పెరిగినది.

అయితే ఇంత భారీయెత్తున సైన్యం లేకపోతే రాజధానీ నగరమైన వియంటియన్ పరిసర ప్రాంతమైన ప్రభుత్వ ఆధీనంలో ఉంటుందా అనేది అనుమానమేనని కొన్నివర్గాలవారు చెప్పారు

లావోస్ ఉత్తర ప్రాంతంలో వైరాసినల సమీకరణ జరుగుతున్నదనికూడా ఆ నివేదికలో తెలిపారు. లావోస్ విద్రుత్వ పిమానికదళ విమానాలు దాడులు జరపడం వల్లనే సంహార్దుల పాడవుతా చేరాలన జలాలను సమీకరించుకున్నదని ఆ నివేదికలో తెలిపారు

లావోస్‌లోని తాయ్ వలంటీర్ దళాల కింద గత నెలాఖరుతో పూర్తి అయిన సంవత్సరంలో 6 కోటి 50 లక్షల డాలర్లు వ్యయమైనట్టు విదేశాంగ శాఖ వర్గాలవారు తెలిపారని రాయిటర్ విలేకరి ప్రాసున్నారు

రాష్ట్రంలో నైలాన్ ఫిలమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సన్నాహాలు

కేంద్ర ఆమోదం కోసం వేచియున్నట్టు మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 4

తొమ్మిదికోటరూపాయల వ్యయంతో గల నైలాన్ ఫిలిమెంట్ యార్నిల్ ఏర్పాటువిషయంలో కేంద్రప్రభుత్వఆమోదంకోసం రాష్ట్ర ప్రభుత్వం వేచియున్నదని మంత్రి శ్రీ తోటరామస్వామి నిన్న శాసనసభలో చెప్పారు

శ్రీ యుతులు కె. రోశయ్య వ రాజగోపాలనాయుడు అడగిన ప్రశ్నకుముఖ్య మంత్రి సమాధానం చెబుతూ, ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనుమతినియ్యవలసిందిగా కోరుతూ, రాష్ట్రపారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ దరఖాస్తుచేసిందట ఆయన చెప్పారు

ఈ ఫ్యాక్టరీవల్ల 250 మందికి ఉద్యోగావకాశాలు కల్గడమే కాకుండా సంవత్సరానికి మొత్తం ఆరుకోట్ల ఆదాయం రాగలదని అంచనా వేసారు.

గోధుమల కొనుగోలుకు ఇండియాకు 54 లక్షల బ్రిటిష్ గ్రాంటు

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (యు ఎన్ ఐ)

1970-71 పంటకాలంలో గోధుమలు, లేక గోధుమపిండి కొనుగోలు చేసుకోవడానికి గాను భారతదేశానికి బ్రిటన్ 8లక్షల పౌండ్లు (54 లక్షల రూపాయలు) గ్రాంటుగా ఇస్తుంది

ఈ గోధుమలను భారతదేశానికి చేరవేయడానికి అయ్యేఖర్చును భారతదేశమే భరిస్తుంది.

గంగానది కట్టకు గండుపడి బరౌనీ ప్రాంతం జలమయం

పాట్నా, ఆగస్టు 4 (పి టి ఐ)

గంగానది వరదలు విజృంభించడంతో కట్టకు గండ్లుపడి బరౌనీ పారిశ్రామిక మండలం జలమయమైనది. ఆ ప్రాంతమంతటికీ తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఏర్పడినది.

మాంసీర్ పట్టణంలోకి వరద నీరు ప్రవేశించి పలవు ప్రాంతాలన్నీ జలమయమైనవి. పవర్‌హౌస్‌లోకి నీరు రావడంతో విద్యుత్సరఫరా నిలిచిపోయినది

తిరుపతి కాల్పులపై తిరిగి చర్చింపునకు మంత్రి నిరాకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 4

ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంగా గత మే 19వ తేదీన "ఆంధ్ర బంద్" జరిగినప్పుడు తిరుపతిలో ఇద్దరి మృతికి కారణమైన పోలీసు కాల్పులు "సమర్థనీయమేనని అనివార్యమైనవని" హోంమంత్రి శ్రీ జలగం వెంగళరావు అనడంతో మొన్న విధాననభలో ఉద్రేకాలు చెలరేగాయి

మంత్రి వక్తవ్యం పట్ల ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తంచేశారు. పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరపించాలని గట్టిగా వాదించారు ఈ వ్యవహారాన్ని కూలంకషంగా పరిశీలించడం కోసం అసెంబ్లీ సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నెలకొల్పాలని పోలీసు కాల్పులపై దర్యాప్తు జరపిన మేజిస్ట్రేటు నివేదికను సభకు సమర్పించాలని కూడా పలువురు సభ్యులు పట్టుపట్టారు

అయితే ఈ విధ్యలన్నిటినీ మంత్రి తోసిపుచ్చుతూ మేజిస్ట్రేటు నివేదికను పరిశీలించి ఆమోదించినదనీ, తిరిగి దర్యాప్తు జరిపించే పనికిలేదని స్పష్టం చేశారు

అయితే పతిపక్ష పక్షుల ఆందోళనను దృష్టిలో ఉంచి ఈ విషయంలో వివిధ పార్టీల నాయకులతో సంప్రతించగలనని చెప్పారు

బంగ్లాదేశ్‌కు వంద మంది సమితి సివిల్ అధికారులు

ఐక్యరాజ్యసమితి ఆగస్టు 4 ఎఎన్‌ఐ

తూర్పు బెంగాల్‌కు ఐక్యరాజ్యసమితి ఇతర ప్రపంచ దేశాలు ఇచ్చిన సహాయం సక్రమంగా పంపిణీ అయ్యేటట్టు చూడటానికిగాను వందమంది సివిల్ అధికారులను బంగ్లాదేశ్‌కు పంపిస్తున్నారు

తూర్పు బెంగాల్‌లో నమిత మానవతా దృక్పథంతో సహాయక కార్యక్రమాలను మాత్రమే నిర్వహిస్తుందని, సమితి కార్యాలయం జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నారు

'బంగ్లాదేశ్‌లో మామూలు పరిస్థితి వచ్చేవరకూ ఆయుధ సరఫరాకు స్వస్తి'

ఫ్రాన్స్ హామీ ఇచ్చినట్టు రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, అగస్టు 4 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్‌లో మామూలు పరిస్థితి నెలకొంటే తప్ప పాకిస్తానుకు ఆయుధాలనీ మందుగుండు సామాగ్రినీ సరఫరా చేసే పనికి లేదని ఫ్రాన్స్ స్పష్టంగా తెలిపినదని రక్షణ ఉత్పత్తి శాఖ మంత్రి వి సి శుక్లా నేడు రాజ్యసభలో చెప్పారు

ప్రపంచం ఉన్న ఒప్పందాల మేరకూడా వాటిని సరఫరా చేయలేమని ఫ్రాన్స్ తెలియచేసిందట ఆయన చెప్పారు

మనదేశ భద్రతకు భంగకరంగానూ, బంగ్లాదేశ్ ఉద్యమాన్ని అణచివేయడం గలగేట్టుగానూ పాకిస్తాన్ ఆయుధ శక్తి పెరగకుండా నిరోధించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని శ్రీ శుక్లా చెప్పారు

తలోదేశాల నుండి కూడా పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా కాకుండా చూస్తామని ఆయన చెప్పారు.

పాకిస్తాన్‌కు ఫ్రాన్స్ సరఫరా చేసిన ఆయుధాల వివరాలను మంత్రి అంతకు ముందు ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు

వలు దేశాల నుండి పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా అయినాయనీ, అయితే అమెరికా సమ్మతితోనే ఆ సరఫరా జరిగినదా అనే విషయం తెలియదని మంత్రి చెప్పారు

ఫ్రెంచ్ నుండి మొత్తం బారి ఎత్తున ఆయుధాలు సరఫరా అయినాయని ఆయన చెప్పారు

ఈశాన్యరైల్వే స్టీమర్ సర్వీసు నిర్వహణ పరిశీలనకు మంత్రి హామీ

న్యూఢిల్లీ ఆగస్టు 4 (యు ఎన్. ఐ)

ఈశాన్య రైల్వే స్టీమర్ సర్వీసు నిర్వహణనుగూర్చి తాను స్వయంగా పరిశీలన జరిపి లోపాలను తొలగించగలనని రైల్వే మంత్రి శ్రీ కె. హనుమంతయ్య నేడు లోక్‌సభలో హామీ ఇచ్చారు.

అధికార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రాజశేఖర్ ప్రసాద్ సింగ్ తెచ్చిన సామాధానం తీర్మానంపై మాట్లాడుతూ పై ప్రకటన చేశారు గంగానదిలో ఈశాన్య రైల్వే ప్రారంభించిన స్టీమర్ సర్వీసు అనవ్య నదిపల ప్రయాణీకులు మృత్యువువల పడుతున్నారని శ్రీ సింగ్ తదితరులు ఫిర్యాదు చేశారు

రెండు స్కూటర్ల ఫ్యాక్టరీలకు అనుమతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 4

రాష్ట్రంలో రెండు స్కూటర్ల కర్మాగారాలకు అనుమతి లభించినది ఇందులో ఒకటి విజయవాడలో మూడుకోట్ల రూపాయల పెట్టుబడితో ఏటా 24000 స్కూటర్లను ఉత్పత్తి చేయగల శక్తితో ప్రయివేటు రంగంలో నెలకొల్పబడుతుంది

పలో స్కూటర్ల కర్మాగారానికి రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థకు అనుమతి లభించినది విదేశీ సహాయంతోనూ వారి ఎగుమతిన్నున్నారు

విధాన పరిషత్తులో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడీ వివరాలన్నీ వివరించారు వర్షాకు సమాధానం చెబుతూ ప్రకటించారు

ప్రాంతీయసంఘంతీర్మానంపై ప్రభుత్వ వివరణలు

సభకు నివేదికలు సమర్పించే సమయంలో చేయవచ్చునని స్పీకర్ రూలింగ్

హైదరాబాద్, ఆగస్టు 4 (పి టి ఐ)

తెలంగాణా ప్రాంతీయ సంఘం తీర్మానాలతోనూ, సభ బల్లపై ఉంచిన చట్టసంబంధమైన ఏఅంశాన్ని గూర్చి అయినా సభ్యులు ప్రస్తావించవచ్చునని స్పీకర్ శ్రీ బి వి సుబ్బారెడ్డి నేడు రాష్ట్రవిధాన సభలో రూలింగ్ ఇచ్చారు

ప్రాంతీయ సంఘం తీర్మానాలపై పభుత్వంగైకొన్న చర్యలనుగూర్చిన వివరాలను సభబల్లపై ఉంచినప్పుడే, మంత్రి యీ తీర్మానాలనుగూర్చి ప్రకటనచేయడానికి తగు సమయమనికూడా స్పీకర్ రూలింగ్ ఇచ్చారు

పాడి పరిశ్రమాభివృద్ధి విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగినదని ఫిర్యాదుచేస్తూ ప్రాంతీయసంఘం చేసిన తీర్మానాన్ని సభబల్లపై ఉంచినప్పుడు గతవారం 27వ తేదీన తిరిగి 29వ తేదీన వ్యవసాయమంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ప్రకటనచేయడానికి అనుమతి ఇవ్వరాదని ప్రజానిధి సభ్యులు అభ్యంతరం చెప్పారు దానిపై స్పీకర్ యీ రూలింగ్ ఇచ్చారు

న్యూయార్క్‌లో వైష్ణవ దేవాలయ నిర్మాణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 4

అమెరికాలోనిన్యూయార్క్ పట్టణంలో వైష్ణవ దేవాలయం నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానంవారు 20వేలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారి కామన్‌గుడ్ ఫండ్ వారు 20వేల రూపాయలు మంజూరు చేశారు

అక్కడ నిర్మాణం ఏర్పరచుకున్న హిందువులకోసం, హిందూ మతంలో విశ్వాసంకల ఇతరులకోసం ఈ దేవాలయం నిర్మిస్తున్నట్టు విధాననభలో నేడు దేవాదాయశాఖ మంత్రి చెప్పారు.

జనవాక్యం

సట్టిమండిలో సంచినీటి ఎద్దడి

ఆర్యా,

సట్టిమండి (అత్తిమన్నునగర్) బస్టీలో నివసిస్తున్న రెండువేలమంది ప్రజలకు గాను రెండు మూడు నీటికుళాయిలు మాత్రమేఉన్నాయి. సిటిబోర్డుకుళాయిల్లో కుళాయివద్ద మూడువందలమంది గుమిగూడిఉంటారు ఎవరికి సమృద్ధిగా నీరు లభించడంలేదు. అధికులకు, పేదలకులకు ఇసార అత్యవసరంగా ఉన్నప్పటికీ ఈ మంచినీటిసమస్యవల్ల చికాకులకలుగుతున్నది మరికొన్ని సిటికుళాయిలు ఏర్పాటు చేయవలసినదిగా లోగడ ఉన్నతాధికారులకు మనవిచేసినప్పటికీ జరిగింది

బస్టీప్రజల నీటిసమస్యను గుర్తించి త్వరలో మరికొన్ని మంచినీటికుళాయిలు ఏర్పాటుచేయాలని సంబంధిత అధికారులకు నిజ్జప్తి చేస్తున్నాను.

పి. యాదయ్య

సట్టిమండి.

* * *

నాందేడ్ బస్సులు సాలూరలో ఆపాలి

ఆర్యా,

బోధన్‌తాలూకా సాలూరగ్రామంలో పోలీసు జనాభా ఉన్నది. గతనెల 15వ తేదీనుండి ఏర్పాటుచేసిన హైదరాబాద్ నుండి నాందేడ్‌కు వెళ్ళి తిరిగి హైదరాబాద్‌చేరుకునే ఎక్స్‌ప్రెస్ బస్సులు ఈ గ్రామముమీదుగా ప్రయాణిస్తున్నాయి కానీ ఇచ్చట ఆగుటలేదు

నుమారు 16 గ్రామములకు ఇది కేంద్రమైఉన్నది. పరిసరగ్రామాలవారు కూడ ఇక్కడికివచ్చి బస్సుఎక్కవలసి ఉంటుంది ఇచ్చటనుండి వ్యాపారస్తులు హైదరాబాద్, నాందేడ్‌పట్టణాలకు ఎక్కువగా పోతుంటారు. రాష్ట్రమునకు ఇది సరిహద్దుగ్రామము ఉన్నది

సికాంద్రాబాద్ బస్సునువారు ఇక్కడికి రెండుమైళ్ళదూరమునసరిహద్దుగ్రామమైన "పిసి" వద్ద ఆపుతారు ప్రయాణీకులు ఇచ్చటనుండి వెళ్ళవలసిన్న ఏ మైళ్ళదూరమునగల పోలీసుకుగాని, లేక రెండు మైళ్ళదూరమునగల ఎసికిగాని వెళ్ళవలసి వస్తుంది పోలీసుహైదరాబాదులోని పత్రికలు ఇచ్చట ఆగనందున ముఖ్యముగా వ్యాపారస్తులకు అసౌకర్యముగా ఉంటున్నది

ఈ విషయము ఆర్టీసీ అధికారులు తగనిశ్రద్ధతనలోని ప్రయాణీకులకుగల ఈ అసౌకర్యమును తొలగించవలసినవి కోరుతున్నాను.

కె. సుభాష్

సాలూరా

* * *

టాంక్ బండ్‌పై చీకటి

ఆర్యా,

నగరంలోని టాంక్‌బండ్‌పై ఉన్న కొన్ని విద్యుద్దీపాలు కొన్ని నెలలనుండి వెలగడంలేదు ఒక స్థంభానికిఉన్న లైటు వెలిగితే అదిర్యాతి పరుసగా ఐదు, ఆరు స్థంభాలవరకుఉండే లైటు వెలగకపోవడం వల్ల రాత్రిసమయాలలో అతిప్రమాదంతో ప్రయాణం చేసేవారివల్ల సైకిల్ ప్రయాణీకులకు ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నది. డి బి ఆర్. మిల్స్ ఎదురుగా కట్టపై ఉండేలైటు అసలే వెలగడంలేదు. ఇక్కడఉన్న మునిసిపల్ గార్డెన్‌లోనికి వచ్చిపొయేవారు చీకటిలో జాగ్రత్తగా తిరగవలసివస్తున్నది

ప్రమాదాలు సంభవించకముందేటాంక్ బండ్‌పై విద్యుద్దీపాలు వెలిగే ఏర్పాట్లు చేయాలని విద్యుచ్ఛక్తి శాఖ అధికారులకు మనవి చేస్తున్నాను

సి. వి. లక్ష్మణ్

కవాడిగూడ

* * *

బెటర్‌మెంట్ పన్నుపై బోధన్ రైతులవిజ్ఞప్తి

ఆర్యా,

నిజామాబాద్‌జిల్లాలోని రైతులు సకాలములో వర్షములువిడిచి కాల్వలనీరు సకాలములో అందక, పంటలు వండక, నానా ఇబ్బందులపడుతూ కష్టనష్టములనుభరిస్తున్నారు ప్రభుత్వము రైతులకు సకాలములో ఎటువంటి సహాయము అందచేయకపోగా ఇప్పుడు నిజామాసాగర్ ప్రాజెక్టు అభివృద్ధిపథకము అనేటి ఒకటి మీదపెట్టి అందుకుగాను రైతులవద్ద "అభివృద్ధి విరాళము" అనేనెపముతో "అభ్యున్నతిఅభివృద్ధి విరాళము చెలించునిమిత్తము కిరాయిబాకీ" అని ఎగిమెంట్ ఒకదానిని తయారుచేసి దానిమీద రైతులనుంచి కాలుతీసుకుంటున్నారు ఆ ఎగిమెంట్‌లో రైతుచెలించే విరాళమును నాలుగు అరుకనులలో చెలించువారిని అని వ్రాయించుకొంటున్నారు ఇది విరాళమైనదీ లేక ప్రభు

ఆఖరి రోజులు

అశోక్‌కుమార్ సమర్పించు

కమ్ ఎంటర్‌ప్రైజెస్ వారి

అధికార్

ఈస్మన్‌కలర్

సంగీతం: ఆర్ డి బర్మన్

అశోక్‌కుమార్ నంద. దేవిమహర్షి

వాజమా హెలెన్ ప్రాణ

అశోక్ - హైదరాబాద్

రోజూ: 3-15, 6-30 9-30

—ఈస్టిత్ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్

10వ సంయుక్త వారం

ప్రభాత్

హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

ప్రభాత్‌లో రు 1-30 తరగతిలో

స్త్రీలకు ప్రత్యేక వసతి

నరోజ్ వరంగల్ — ప్రభాత్ నిజామాబాద్

శ్రీ కర్మా పిక్చర్స్ రిలీజ్

5వ సంయుక్త వారం

బసంత్ శ్యామ్ అంజలి

హైదరాబాద్ నికిందరాబాద్

రోజూ 2-30, 6-00, 9-30.

లక్ష్మి-వరంగల్

7వ సంయుక్త వారం

వెంకటేశ అలంకార్

రోజూ 2-30, 6-00 9-30.

రామా అంబే అశోక్

వరంగల్ ఖమ్మం నిజామాబాద్

నటరాజ్—మహబూబ్‌నగర్

10వ సంయుక్త వారం:

ఈ వ నివ్వని

అందాజ్

(ఈస్మన్ కలర్)

సమ్మిలపూర్ హేమమాలిని అరుణ ఇరాని

జమరుద్ సంగీత్

హైదరాబాద్ నికిందరాబాద్

3-15 6-30 9-30 3-00, 6-15 9-30

9వ సంయుక్తవారం:

సుందర్‌లాల్ నహాతా సమర్పించు

జయలక్ష్మి పిక్చర్స్ వారి

ప్యార్ కి కహాని

ఈస్మన్‌కలర్

తనూజ అమితాభ్‌బచన్ వరిదా

జలాల్ అనిల్‌ధావన్ కేమ్‌లోపా

రామకృష్ణ 85 ఎం.ఎం.

ఎయిర్‌కండిషన్డు

రోజూ 3 ఆటలు 3-00 6-15. 9-30

రవాత్

ప్రతిరోజూ ఉదయం 10-30గం

"దేవత"

తా: ఎన్. టి. రామారావు సావిత్రి.

వాణిశ్రీ, పద్మనాభం. గీతాంజలి, రాజనాల

సుదర్శన్

(ఎయిర్‌కూలు)

నేడు ఉదయం ఆట 11-30 గం.

సతీ సావిత్రి

(నరికొ తకావి)- తెలుగు

నాగేశ్వరరావు, ఎస్. వరలక్ష్మి.

ఎస్. వి. రంగారావు, రెలంగి

స్త్రీలకు 50 పైసల తరగతి విడిగా గలదు

KALPANA

THEATRE DELUXE

నేడే చూడండి

ఉదయం 11-30 గం.

పెద్దక్కయ్య

తా: కృష్ణకుమారి, వాణిశ్రీ, జ్యోతిలక్ష్మి,

హరనాథ్, చంద్రమోహన్, గుమ్మడి

రేపటినుండి: గోవా సి ఐ.డి-999

ప్రభాత్—హైదరాబాద్

నేడు ఉదయం ఆట 11-30 గం.

బ్రతుకు తెరువు

నాగేశ్వరరావు ఎస్ వి రంగారావు.

ఆర్.నాగేశ్వరరావు. సావిత్రి. శ్రీరంజని

అప్సర

లాల్‌దర్వాజా హైదరాబాద్

నేడే చూడండి

ఉదయం 11-30 గం.

తిక్క శంకరయ్య

తా ఎన్. టి రామారావు జయలలిత

కృష్ణకుమారి నాగభూషణం పద్మనాభం

బాలాజి-ముషీరాబాద్

నేడే చూడండి

ఉదయం 11-00 గం

"రాజసింహ"

తా: కాంతారావు. రాజనాల, రాజబాబు,

రాజశ్రీ. వాణిశ్రీ

18వ సంయుక్త వారం

జెమినీ సమర్పించు

మధు మూవీస్ వారి

"కళ్యాణ మంటపం"

నిర్మాత. దర్శకత్వం:

వి. మధుసూదనరావు

కాంచన, శోభన్‌బాబు

దీపక్ హైదరాబాద్ — **సెలెక్ట్** బోలారం

ఆటల సమయాలు: 3-00, 6-15, 9-30

పాకిస్తాన్‌కు సహాయం నిలిపివేతకు అమెరికా ప్రతినిధుల సభ చర్య

వాషింగ్టన్, ఆగస్టు 4 (రాయిటర్)

పాకిస్తాన్ గ్రీస్ సైనిక పభుత్వాలకు సహాయం నిలిపివేయవలసినదిగా అమెరికా ప్రతినిధుల సభ కోరుతూ తీర్మానం చేసినది

ఆ రెండు దేశాలకూ ఆర్థిక సైనిక సహాయం నిలిపివేయాలనే అంశంతో కూడిన విదేశీ సహాయబిల్లును ప్రతినిధులసభ గత రాత్రి ఆమోదించినది

అసలు మొత్తంలో ఎక్కడ సగిపోతుందోననే సందేహంతో ఆ సహాయం నిలిపివేత అంశాన్ను బాహాటంగా వ్యతిరేకించరాదని అమెరికా ప్రభుత్వం నిర్ణయించుకున్నట్టు అభిజ్ఞవర్గాలవారు తెలిపారు

అమెరికా భద్రతకోసం నిరపాయకరమైన నాటో కూటమి సభ్యదేశమైన గ్రీస్‌కు అవసరమైనప్పుడు ఒక క్షణం కూడా సహాయం అందించడానికి సిద్ధంగా ఉండాలని అధ్యక్షుడు నిక్సన్ నిర్ణయంగైకొనే అవకాశం ఇప్పటికీ ఉన్నదని రిపబ్లిక్ పార్టీ నాయకుడు చెప్పారు

ఆబిల్లుకు అనుకూలంగా 200 వోట్లు పతికూలంగా 192 వోటు వచ్చాయి

విప్లవ రచయితల విడుదలకై విజ్ఞప్తి

(1వ పేజీ తరువాయి)

గ్వాం అరెస్టు చేయడం ఎ ప్రజాస్వామిక పభుత్వానికైనా "అర్థరహితం అనుచితం అయినదిగా" అని నుపసిద్ధ తెలుగకవి శ్రీ ఆరుద్ర నేడొక ప్రకటనలో వ్యాఖ్యానించారు

అరెస్టయిన ముగ్గురు విప్లవరచయితలను పభుత్వం వెంటనే విడుదలచేయాలని మద్రాసు అభ్యుదయ రచయితల సంఘం ఉపాధ్యక్షుడైన శ్రీ ఆరుద్ర కోరారు

"ఏ మాత్రం ఆలోచనలేని. గాభరా పడుతున్న పభుత్వం హఠాత్తుగా రచయితల్లో లేక పోతుంది" అని ఆయన అన్నారు

ఉస్మానియా యూనివర్సిటీ సోషలిస్టు జాతీయసమితి నేడక్కడ సమావేశమై ముగ్గురు విప్లవరచయితలను ఇ టి వల అరెస్టు చేయడంపట్టఆందోళన వకటిస్తూ వారిని వెంటనే విడుదల చేయాలని భావ ప్రకటన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించాలని పభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

"కేవలం రచనలనే ఆధారం చేసుకొని రచయితలను పజాస్వామ్య బద్ధమని చెప్పుకొనే పభుత్వం కారాగారంలో ఉంచుతుంటే. పౌరహక్కులను శ్రామికవర్గ నియంతృత్వం కాలరాసిందని ఆవేశపరులైన ఈ యువరచయితల కెలానచ్చచెప్పగలను" అని సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు రచయిత అయిన శ్రీ డి నరహరి నేడొక ప్రకటనలో వ్యాఖ్యానించారు.

"సంఘంలో దురాచారాలనుకల్మషాన్ని కవితద్వారా కరగిపోసిన ఈ కవుల కలాన్ని ఆదరం న్యాయం కాదు" అనీ వారిని వెంటనే విడుదలచేయాలనీ సాంప్రదాయికతా విరోధి సమితి, మూఢాచార నిరోధక సమితి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ జి నారాయణరావు పభుత్వాన్ని కోరారు

ప్రస్తుత పభుత్వ పాలనలో ప్రజాస్వామ్యం. పౌరహక్కులకు రక్షణలేకుండా పోతున్నదనడానికి రచయితల అరెస్టే నిదర్శనమనీ ఈ విధంగా భావ ప్రకటన స్వేచ్ఛను పభుత్వం కాలరాయడం శోచనీయమని. అరెస్టయిన ముగ్గురు విప్లవ రచయితల్లను వెంటనే విడుదలచేయాలని తెలంగాణా జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ ప్రతాప్‌కిశోర్ ఒక ప్రకటనలో కోరారు

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎన్ వెంకటేశ్వర్లు శ్రీ కె ప్రతాపరెడ్డి ఒక ప్రకటనచేస్తూ విప్లవ రచయితల అరెస్టును ఖండించారు. ఈ అరెస్టులు ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ అని వారిని విడుదలైనా చేయాలి. లేదా వారిపై నిర్దిష్టమైన అభియోగాలతో న్యాయస్థానంలో హాజరు పరచాలని వారు కోరారు

విప్లవ రచయితలు అరెస్టు తమకు దిగ్భ్రాంతి కలిగించినదని. ప్రజాస్వామ్య లీలాపులుగా తాము తీవ్రసరిసన తలపుతున్నామనీ వారిని వెంటనే విడుదల చేయాలని ఆదిలాబాద్ జిల్లా సాహిత్య సమితి పభుత్వాన్ని కోరినది

క్రీడాభూమి

రెండవ టెస్ట్‌కు భారత జట్టు

మాంచెస్టర్, ఆగస్టు 4 (ఎ పి రాయిటర్)

భారత-ఇంగ్లాండ్ క్రికెట్ జట్ల మధ్య రేపు ఇక్కడ ఓల్డ్ ట్రాఫర్డ్ మైదానంలో ప్రారంభమయ్యే రెండవ టెస్ట్ పోటీలో పాలొనే భారత జట్టుకు ఎన్నిక చేసిన 13 మంది ఆటగాళ్ళ పేర్లను ప్రకటించారు

వీరిలోనుండి 11 మంది క్రీడాకారులను ఆ రోజుదాకా ఎన్నిక చేసారు

12 మంది క్రీడాకారుల పేర్లివి: ఎ.ఎల్ వాడేకర్ (కెప్టెన్) అశోక్ మన్‌కడ్, సునీల్ గవాస్కర్ డి ఎస్ నరేశాయి జి ఆర్. విశ్వనాథ్ ఎస్ ఎం ఇంజినీర్, ఇ డి సోల్కర్ ఎస్ అబిద్ అలీ. ఎస్ ఎస్. వెంకటరాఘవన్ (వికెట్ కీపర్) బి ఎస్ బేడి బి ఎస్ చంద్రశేఖర్ ఇ-ఎ ఎస్ ప్రసన్న కె జయంతిలాల్

వీరిలో జయంతిలాల్ పన్నెండవ పాలిగతా అందరూ మొదటి టెస్ట్‌లో పాలొన్నవాళ్లే

ఇంగ్లాండ్ జట్టుకు ఎన్నిక చేసిన 12 మంది ఆటగాళ్ల పేర్లిని:

రే ఇలంగ్‌వర్ (కెప్టెన్) బాయ్‌కాట్ లుబరన్స్. జేమ్‌సన్. ఆండ్‌నాట్. రిచర్డ్ హాట్టన్, జాన్ ఎడిచ్ పీటర్ పీబర్. ఎస్ గిబ్బర్స్, ఆలన్ ప్రెస్టన్, బెర్నార్డ్ డి ఆలివీరా, టి ఆర్మాల్.

* * *

హైదరాబాద్ బూస్ టాంజానియా జట్ల మధ్య క్రికెట్ సోటీ డ్రా

దార్‌సలామ్ ఆగస్టు 4 (రాయిటర్)

ప్రస్తుతం టాంజానియాలోపర్యటిస్తున్న హైదరాబాద్ బూస్ క్రికెట్ జట్టుకుఅరుష టాంజానియా టాస్‌నెడ్ జట్టుకు మధ్య జరిగిన క్రికెట్ సోటీ 'డా' అయింది

అరువజట్టు తన మొదటిఇన్నింగ్స్‌లో 160 పరుగులు రెండవ ఇన్నింగ్స్‌లో 194 పరుగులు చేసింది

హైదరాబాద్ బూస్ తనమొదటిఇన్నింగ్సులో 301 పరుగులు రెండవ ఇన్నింగ్సులో ఆట ముగిసినసమయానికి మూడు వికెట్ల నష్టానికి 31 పరుగులు చేసింది

* * *

'ఫీల్' కప్ ఫుట్‌బాల్ పోటీలలో వాస్కో స్పోర్ట్స్‌క్లబ్ విజయం

పాణాజీ, ఆగస్టు 4 (యు ఎన్. ఐ.

ఇక్కడి పోలీసు గ్రౌండ్స్‌లో జరుగుతున్న 'ఫీల్' కప్ ఫుట్‌బాల్ పోటీలలో గోవాకు చెందిన వాస్కో స్పోర్ట్స్‌క్లబ్ గోవా పోలీసు జట్టును 1-0 గోలులతో ఓడించింది

నిజామ్‌సాగర్‌లో కంట్రాక్టరు శవం

నిజామ్‌సాగర్ ఆగస్టు 4

కాళు చేతులు బంధించి ఉన్న ఒక శవం నిజామ్‌సాగర్ జలాశయం నీటిపై తేలుతూ ఉండగా పోలీసులు బయటికి తీసారు

ఈ మృతదేహం యెడపల్లికి చెందిన ఒక కంట్రాక్టరుదని తెలిసినవారు గుర్తుపట్టారు.

పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మాగాణిభూములకు 18 ఎకరాల పరిమితి

రాష్ట్రాలకు కేంద్ర భూసంస్కరణల సంఘం సిఫారసు

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (పి టి ఐ)

మాగాణి భూముల విషయంలో ఐదు గురు సభ్యులుగల కుటుంబానికి వదినుండి పద్దెనిమిది ఎకరాల గరిష్ఠ భూపరిమితిని విధించాలని కేంద్ర భూసంస్కరణల సంఘం రాష్ట్రాలకు సూచించినది

దేశంలోని భూపరిమితి చట్టాలన్నీ ఒకే మాదిరిగా ఉండటానికి ఈ సూచనచేశారు ఈ భూమి సదా నీటి పారుదల సౌకర్యం కలిగిఉండి ఏటా రెండు పంటలుపండేదే ఉండినే ఈ గరిష్ఠపరిమితి విధించాలని ఈ సంఘం సూచించినది

మెట్టభూముల విషయంలో సంఘం సూచించిన గరిష్ఠ భూపరిమితి కుటుంబానికి 54 ఎకరాలు

నేడు అకస్మాత్తుగా ప్రకటించిన పార్లమెంటు సభ్యులకు ఈ సంఘం సూచనలను పభుత్వం అందజేసినది

రాజ్యసభలో ప్రకటన చేసిన వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఏ. సి షిండే ఈ సూచనలను సార్వత్రికమైనంతత్వరగా అమలు చేయవలసినదని కేంద్ర పభుత్వం రాష్ట్ర పభుత్వాలను కోరిన దని ప్రకటించారు

ప్రకటనలో నష్టపరిహారం గురించి ఏమీలేదు సభ్యుల సందేహాలకుసమాధానం చెపుతూ శ్రీ షిండే మార్కెటు విలువ, కాక నష్టపరిహారం సమంజసమైనదిగా ఉండాలని సంఘంసూచించినదని ఆయన అన్నారు ఇందుకు రాజ్యాంగాన్ని సవరించవలసివచ్చినా సవరించి రాష్ట్రాలకు సహకరించడానికి కేంద్రంసిద్ధంగా ఉన్నదని ఆయన ప్రకటించారు

కొన్నిరకాల భూములకు మినహాయింపు ఇచ్చే విషయాన్ని నానభూతితో పరిశీలించాలని సంఘం సూచించినదని. అయితే ఇలాంటి మినహాయింపులు తాత్కాల్పంగా ఉండాలనికూడా సూచించినదని శ్రీ షిండే చెప్పారు.

యంత్రాలద్వారా సాగుచేసే భూములకు ప్రస్తుతముఉన్న మినహాయింపులను రద్దుచెయ్యాలని సంఘం సూచించినట్లు ఆయన అన్నారు.

టీ, కాఫీ. తోటలు, రబ్బరు,యాలకులు మిరియాలు వాటిని సాగుచేసే భూములకు మినహాయింపుల విషయాన్ని ఆయా పభుత్వ. శాఖలలో సంప్రదించి ఆయా రాష్ట్ర పభుత్వాలు జాగ్రత్తగా పరిశీలించాలని ఆ తరువాత దేశమంతటా ఇవి ఒకే విధంగా ఉండేందుకు ముఖ్యమంత్రులు సంప్రదించుకొని ఒక నిర్ణయానికి రావాలని సంఘం సూచించినట్లు ఆయన ప్రకటించారు

సుడిగుండంలో పసిపాప

మాంఛీర్, ఆగస్టు 4 (పి టి ఐ)

ఇక్కడి కస్టమ్ హౌస్ రిజర్వు వద్ద నదులు తిరుగుతూ ప్రవహిస్తున్న గంగా నదిలో పడి నీటిలో 8 సంవత్సరాల వయసుగల పాప పూర్తి నిండుగా కప్పుపై ఉండ కట్టుకు పోతూ రోదిస్తూంటే ఒడ్డుగా ఉన్న ప్రజలు ఆశ్చర్యదయవిధారక దృశ్యాన్ని నిస్సహాయులై చూస్తుండిపోయారు

ఈ పాప ఎవైనదీ ఆ తరువాత తలియ రాలేదు

దున్నపోతు లోకను గట్టిగా పట్టుకుని కొట్టుకు పోతున్న ఒక బాలుడిని కూడా ప్రజలు చూసారు:

ఈ ఇద్దరూ మృతి చెంది ఉంటారని భావిసున్నారు.

ఈ నెల 25న బెంగాల్‌లో సమ్మె

కలకత్తా, ఆగస్టు 4 (పి టి ఐ)

పశ్చిమబెంగాల్‌లో ఈనెల 25వతేదీన సార్వత్రిక సమ్మెజరపాలని అన్నిరాజకీయ సంఘాలూ నిర్ణయించాయి.

వచ్చే వేసవిలోగా విధానసభ ఎన్నికలు జరపాలనీ బంగ్లాదేశాన్ను గుర్తించాలనీ, మూసివేసిన ఫ్యాక్టరీలను, స్కూళ్ళను తెరిచి ప్రారంభించాలనేమొదలైన కోర్కెల సాధనకు ఆ సమ్మె జరపాలని నిన్న నిర్ణయించారు.

ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి లేసీ బరీ రాజీనామా

కాన్‌బెర్రా, ఆగస్టు 4 (రాయిటర్)

ఆస్ట్రేలియా విదేశ వ్యవహారాలమంత్రి లిస్లీబరీ తన పదవికి రాజీనామా చేశారు ప్రధానమంత్రి విలియం మాక్‌మాహాన్ గత రాత్రి ప్రకటించారు

బరీ సెనెటులో అటార్నీ జనరల్ నిగెవ్‌లోవెన్ నియుక్తులైనారు

బరీ ఆస్ట్రేలియా ప్రజలకు చేసిన సేవట్ల తాను గర్వినున్నానని అన్నారు ప్రజలందరూ అయనకు కృతజ్ఞులు ఉండాలనీ ప్రధానమంత్రిమాక్‌మాహాన్ అన్నారు

బరీ నేడు మెల్‌బోర్నులో ఏ తాలూ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ "నిర్ణయిస్తాను భావలో చెప్పాలంటే నేను పదవీచ్యుతుడ అయినాను" అన్నారు

మీ జీవన ప్రమాణాన్ని పెంపొందించుకోండి

రు. 1/- లేక రు. 2/-తో మాత్రమే

రేడియోలు, ట్రాన్సిస్టర్లు. ప్రెషర్ కుకర్లు, స్టీల్ పర్నిచరు, సైకిల్స్. వాచీలు, కుట్టుమిషన్లు లేక మరే ఇతర నిత్యావసరమైన లేక ఆహ్లాదాన్నిచ్చే వస్తువులు పొందండి.

సీటు పూర్తయ్యేలోగా త్వరపడండి.

అడ్మిషనుకు ఆఖరు తేదీ: 12-8-71

ఆశా ట్రేడర్స్ (రిజిస్టర్డ్ నెం. 6474)

గోషామహల్ స్టేడియంరోడ్, హైదరాబాద్-12.

ఫోన్: 46166

(Khan & Sons)

రాష్ట్రంలోని 14 జిల్లాలలో ఉపాధికల్పనకు పథకాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 4

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి జిల్లాల వారీ పథకాలను సిద్ధపరచడానికి వర్తమాన ఆర్థిక సంవత్సరంలో 819 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం కేటాయించినదని, 14 జిల్లాలకు కార్యక్రమాలు సిద్ధమైనాయని విధాన సభలో వందాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి నేడు చెప్పారు.

నక్సలైట్ చిన్నమ నాయుడు కాల్చివేత

(ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాద్, ఆగస్టు 4

విశాఖపట్టణం నుంచి పార్వతీపురానికి తీసుకొని వెళ్లతుండగా పోలీసుల నుండి తప్పించుకొనిపోయిన నక్సలైట్ నాయకుడు రెడి చిన్నమ నాయుడు మొన్నపోలీసులతో జరిగిన పురణలో మరణించారు శ్రీకాకుళం జిల్లాలోని అమిదాల వద్దన పోలీస్ సేవన్ పరిధిలోకల సారబుంటల ప్రాంతంలో గాలిస్తున్న పోలీస్ బృందంపై రెడ్డి చిన్నమ నాయుడు ఎస్ బి ఎం ఎల్ తుపాకీతో కాల్పులు జరిపాడని ఇక్కడికి సమాచారం అందినది పోలీసులు ఎదురు కాల్పులు జరుపగా అయన మృతిచెందాడు చిన్నమ నాయుడువద్ద కొంత నక్సలైట్ సాహిత్యం, ఒక కతిలబించినది పార్వతీపురం ఏజెన్సీ ప్రాంతంలో జరిగిన ఐదు హత్యలలో ఆయనకు సంబంధంకలదని తెలుస్తున్నది.

హోమ్‌మంత్రి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

లేదనీ ఇటువంటి దర్యాప్తుకొనడం ఇదే మొదలనీ మితవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పూల సుబ్బయ్య అన్నారు

మార్క్సిస్టు సభ్యులు శ్రీనత్యనారాయణ రాజు. శ్రీ ఎస్ రాఘవరెడ్డి కూడా ప్రభుత్వ చర్యను గర్హించారు

అభిప్రాయ ప్రకటనకు గల స్వాతంత్ర్యాన్ని ప్రభుత్వం అడ్డుకుంటున్నదన్న ప్రతిపక్ష సభ్యుల విమర్శకు హోంమంత్రి వెంగళరావు సమాధానమిస్తూ అభిప్రాయాల ప్రకటనకు కూడా 'ఒక హద్దూపద్దూ' ఉండాలి శాంతిభద్రతలకు భంగం కలిగించేట్టుగా ఉండరాదు" అని అన్నారు

హైకోర్టును సంప్రదించకుండా సబ్ కోర్టు ఏర్పాటు

విధానసభలో ఆరోపణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 4

రాష్ట్రపతి పరిధిలో మొట్టమొదటిసారి హైకోర్టును సంప్రదించకుండా కేవలం సబ్ కోర్టును స్థాపించడానికి ప్రభుత్వం నిర్ణయించింది ఆ ప్రాంతంనుండి ఎన్నికైన శ్రీఅనగాని భగవంతరావు మంత్రి అయిన తర్వాత ఈవని జరిగినదనీ స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీవై వెంకటరావు నేడు విధానసభలో బడ్జెట్టుపై సాధారణ చర్చలో పాల్గొంటూ ఆరోపించారు.

సి. పి. డబ్ల్యు. డి. హైదరాబాద్

సెంట్రల్ ఎలక్ట్రికల్ డివిజన్, సి. పి. డబ్ల్యు. డి. 5-9-181 ఛాపెల్ రోడ్, హైదరాబాద్‌కు చెందినరిగ్యులర్ ఛార్జి పైడ్ ఎస్టాబ్లిషుమెంట్‌లో వున్న ఎలక్ట్రికల్ లిస్టు అవరేటర్ ఉద్యోగానికి దరఖాస్తులు తీసుకో బడును వేతనం: రు. 75-1-85- ఇది 2-95-2-110. ప్రస్తుతం హైదరాబాద్‌లో వున్న కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఇచ్చే మామూలు భత్యాలు అదనంగా ఇవ్వబడును

అర్హతలు. అనుభవం: (1) మాధ్యమిక స్థాయి పరీక్షలో ఉత్తీర్ణులయి ఉండాలి (2) లివులకు సంబంధించిన సేఫ్టీ పద్ధతులు క్షుణ్ణంగా తెలిసి వుండాలి (3) కనీసం ఒక ఏడాది పాటయినా లిఫ్ట్ ఎటెండెంట్ మేన్/డ్రయివరుగా పని చేసి. వుండాలి (4) ప్రజలతో సంబంధం వుంటుందిగనుక ఎక్కడి కక్కడ నర్దు బాటు గనుకపోయే మన సత్వం కలిగి వుండాలి

వయః పరిమితి: 21 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు వుండాలి షెడ్యూల్డ్ కులాలు/తెగల వారి విషయంలో ఈ వయః పరిమితి నిబంధనల ననుసరించి సడలించడం జరుగుతుంది.

ఇతర నిబంధనలు: పైన పేర్కొనబడిన అర్హతలు కలిగి వుండి ఎక్కడ ఉద్యోగం చేయవలసి వచ్చినా అక్కడికి వెళ్ళడానికి సిద్ధంగా వుండాలి

దరఖాస్తులు పంపవలసిన చిరునామా: సి. పి. డబ్ల్యు. డి. 5-9-181 ఛాపెల్ రోడ్, హైదరాబాద్-1 చిరునామాకు దరఖాస్తులను 16-8-1971వ తేదీలోగా పూర్తి పేరు, తండ్రిపేరు. ప్రస్తుత చిరునామా, శాశ్వత చిరునామా, పుట్టిన తేదీ, పాసయిన పరీక్షల వివరాలు గతంలో వున్న అనుభవం ప్రస్తుతం చేస్తున్న వివరాలు తెలియజేస్తూ పంపవలేను విద్యార్హతలు, అనుభవం, ప్రస్తుత ఉద్యోగాల వివరాలతో పాటు దృవ పర్చబడిన నర్దు ఫికెట్ల జాబితాలను కూడా పంపాలి

davp-635(556)/71

నేషనల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్-1972

హోమ్ సైన్స్, అగ్రికల్చరల్, వెటరినరీ సైన్సు, అగ్రికల్చరల్ ఇంజనీరింగులను తలుపుకొని అగ్రికల్చరల్ సైన్సులో 3 నుంచి 5 సంవత్సరాలపాటు వుండే డిగ్రీకోర్సుకు: మెడిసిన్ కోర్సులకు బేసిక్ సైన్సులలో మూడు సంవత్సరాల డిగ్రీకోర్సుకు బారెక్ బుక్ గాంబ్ మరియు నెలకు రు. 100/- స్కాలర్‌షిప్‌లను ఇవ్వడం కోసం దేశంలో ఎన్నుకోబడిన కొన్ని కేంద్రాలలో ఒక ప్రాథమిక పరీక్షను 1972 జనవరి 2వ తేదీన విద్యా పరిశోధనా మరియు శిక్షణలజాతీయ మండలి వారు నిర్వహిస్తారు నేషనల్ సైన్స్ టాలెంట్ స్కాలర్లను ఎంపిక చేసిన తర్వాత, అగ్రికల్చరల్ సైన్సులో స్కాలర్‌షిప్‌లను వ్యవసాయ శాస్త్రాన్ని ప్రత్యేకించి చేపట్టే అభ్యర్థులకు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రిసెర్చ్ వారు ఇస్తారు నిరీక్షణ పథకలు నిబంధనలకు లోబడి డాక్టరేట్ స్థాయివరకు ఈ స్కాలర్‌షిప్పులు ఇస్తూనే వుంటారు బోర్డులావ ఇంగ్లీషు గాని భారత రాష్ట్రాంగంలో పేర్కొన్న ప్రాంతీయ భాషలలో ఏదయినాగాని వుంటుంది

1972 జూన్/జులైలో బేసిక్ సైన్సు మూడు సంవత్సరాల డిగ్రీకోర్సు యొక్క మొదటి సంవత్సరంలోగాని లేక హోమ్ సైన్సు. అగ్రికల్చరల్ వెటరినరీ సైన్సు మరియు అగ్రికల్చరల్ ఇంజనీరింగులు వుండే 3 నుంచి 5 సంవత్సరాల అగ్రికల్చరల్ సైన్సుల డిగ్రీ కోర్సులోగాని. 4 సంవత్సరాల బేసిక్ సైన్సు డిగ్రీ కోర్సు మొదటి ఏడాదిలో చేరడానికి అర్హతనిచ్చేహాయర్ సెకండరీ స్కూల్సుకు చెందిన అఖరి సంవత్సరంలో చదువుతున్న విద్యార్థులు; యు.పి ఇంటర్‌మీడియేట్ మొదటి సంవత్సరం విద్యార్థులు లేక బొంబాయికి చెందిన నాలుగు సంవత్సరాల డిగ్రీకోర్సు మొదటి సంవత్సరం విద్యార్థులు: ఇండియన్ స్కూల్ సర్టిఫికేట్ పరీక్ష అఖరి సంవత్సరానికి చెందినవారు: సి.యు.సి లేక దానితో సరిసమానమైన పరీక్షకు చెందినవారు ఈ పరీక్షలో పాలొనడానికి అర్హులు అయితే ఇంతకుముందు ప్రాసిన పరీక్షలో సైన్సు సబ్జెక్టులలో (ఎక్కడ అవసరమో అక్కడ మేథమేటిక్స్ తప్పకుండా లెవెల్ మార్కులు పొందాలి

అర్హతలు గల అభ్యర్థులు అడ్మిషను కోసం దరఖాస్తులను దిగువ తెలిపిన పద్ధతులలో ఒక పద్ధతి ఎకారం పొందవచ్చును

(1) అభ్యర్థులు దరఖాస్తు ఫారాలను ఉచితంగా తమ తమ ప్రిన్సిపాల్సు/హెడ్ మాస్టర్ల ద్వారా పొందవచ్చును సదరు ప్రిన్సిపాల్సు/హెడ్ మాస్టర్లు తమ సంస్థ కోసం దరఖాస్తుఫారాలను పంపవలసినదిగా ఎన్ సి ఇ ఆర్. (ఎన్. ఎస్. టి. (ఎన్ సెషన్) న్యూఢిల్లీ-16 చిరునామా వారిని కోరవచ్చును. అలాకోరుతూ పోస్టు ద్వారా ఎన్. సి ఇ ఆర్ టి అత్తరాలు పంపేవారు. రిజిస్టర్డ్ కవరులో వుంచి పంపాలి కవరుమీద "ఎన్ ఎస్ టి ఎస్. ద రఖాస్తు ఫారాలకు కోరిక" అని వ్రాయాలి ఇటువంటి అత్తరాలు ప్రాసే ప్రిన్సిపాల్స్/హెడ్‌మాస్టర్లు, వారికి ఎన్ సి ఇ ఆర్ టి లో 31-5-1971 తేదీలోగా అందేటట్టు పంపాలి

(2) అభ్యర్థులెవరయినా తమ ప్రిన్సిపాల్/హెడ్‌మాస్టర్ ద్వారా దరఖాస్తు ఫారాలను పొందలేకపోయినట్లయితే. వారు ఎన్ సి ఇ ఆర్ టి (ఎన్ ఎస్ టి ఎస్. సెషన్) న్యూఢిల్లీ-16 చిరునామా వారిని పంపమని కోరవచ్చును అలా దరఖాస్తు ఫారాలను పంపమని కోరేటప్పుడు ప్రాసే అత్తరాలలో "ఎస్" లేక "నో" రాయాలి ఇండియన్ పోస్టల్ ఆర్డరును ఎన్ సి. ఇ. ఆర్. టి వారికి న్యూఢిల్లీ-16 పోస్టాఫీసులో చెల్లుబడి అయ్యే విధంగా పంపాలి స్వంత చిరునామాను వ్రాసి రు. 1-65కు తపాలా బిళ్ళను అంటించిన 22 సెం మీ × 12 సెం మీ సైజు వుండే కవరును కూడా పంపించాలి పైన తెలిపిన విధంగా ప్రాసి పంపించబడే పోస్టల్ ఆర్డరుతో వచ్చే కోరికలు సమీక్షించి పరిశీలించబడవు అవి నిరాకరించబడతాయి. ఈ అత్తరాలు రిజిస్టర్ పోస్టు ద్వారా (కవరుమీద ఎస్ ఎస్ టి ఎస్ పరిశీలన పారం కోసం కోరిక అని వ్రాయాలి) స్వయంగాగాని లేక అధికారపత్రం కలిగి దా. రా గాని 15-8-1971 వ తేదీలోగా అందేటట్లు పంపాలి

ప్రాసి చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు ద్వారా గాక మరే మార్గంలో సరియైన పంపించే దరఖాస్తు పరిగణనలోనికి రాదు. మనిఆర్డర్లుగాని ఇతర గ్రాట్యుటీ ఆర్డర్లుగాని ఆ విధంగానే నిరాకరించబడుతాయి.

పూర్తిచేసిన దరఖాస్తుఫారాలను అడూ పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్ వారికి 1971 సెప్టెంబరు 30వ తేదీలోగా అందుతున్నట్లు పంపాలి ఆ తర్వాత వారు అభ్యర్థులకు అడ్మిషన్ కార్డులు జారీ చేసారు అభ్యర్థులు ఏ రాష్ట్రానికి చెందారో ఆ రాష్ట్రంలో వున్న పరీక్షా కేంద్రం పేరును దరఖాస్తుఫారంలోఇస్తారు అందువలన దరఖాస్తు ఫారాలకై ప్రాసేవారు తాము ఏ రాష్ట్రానికి చెందారో అదే ఆలియజేయాలి

(సెక్రటరీ)

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రయినింగ్

(నేషనల్ సైన్స్ టాలెంట్ సెర్చ్‌స్కీమ్)

శ్రీ అరవిందోమార్గ్ న్యూఢిల్లీ-16

davp-789

బలం ఆరోగ్యం పొందండి

అమెరికా శాస్త్రీయ విద్యుత్ప్రకరములు సహాయముతో ఎటువంటి చికిత్స చేయబడను ప్రఖ్యాతి గాంచిన గుప్త రోగముల నివారిస్తు డా॥ రాజా బలహీనతకు శక్తి హీనతకు శాస్త్రీయమైన చికిత్స చేయుదురు పెండ్లి ముందు లేక తరువాత ఒకసారి సంప్రదించండి ముఖ్యమైన వ్యాధి నివారణ చేయుటకు 12 గంటల వ్యవధి అవసరము వేళలు: ఉదయము 9 నుండి రాత్రి 9-30

రాజా డిస్పెన్సరీ

కాచిగూడ, స్టేషనురోడ్ పబ్లిక్ టాకీస్ పక్క హైదరాబాద్-27 ఫోన్: 52519

(Khan & Sons)

హైదరాబాద్ రేసులు-1971

(రేసులకు ఎమ్ ఆర్ సి నిబంధనల ప్రకారం)

20 రోజుల రేసింగ్ ఆదివారం 1971 ఆగస్టు 8వ తేదీన ప్రారంభమయి 1971 అక్టోబరు 14వ తేదీ గురువారంనాడు పరిసమాప్తమవుతుంది ఈ రేసులు రేస్‌కోర్సు, మలక్‌పేట, హైదరాబాద్-36 చిరునామాలో జరుగుతాయి.

బుక్‌మేకర్స్, స్లిప్ టోటలైజేటర్స్, విన్, ప్లేస్, ఫోర్‌కాస్ట్, క్వినెల్లా, ట్రిబుల్ ఇవె ట్‌పూల్, జాక్‌పాట్ టానాలమీద బెటింగ్

వ్రేళ్ళ రుసుము

(పన్నులతో సహా)

మొదటి ఎన్‌క్లోజర్ :

	సీజన్	ప్రతిరోజు
పురుషులకు	రు. 150/-	రు. 10/-
స్త్రీలకు, యూనిఫారంలో పుండే రక్షణశాఖ సబ్బందికి	రు: 125/-	రు. 8/-
2వ ఎన్‌క్లోజర్ :		
అందరికీ	—	రు. 5/-

స్టాండ్ మెంబర్లు ప్రజలు తమకు కావలసిన సీజన్ టికెట్లను కార్యాలయం నుంచి పనివేళలలో పొందవచ్చును.

(SABA)

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

(భారత ప్రభుత్వ సంస్థ)

రామగుండం ఫెర్టిలైజర్ ప్రాజెక్టు

పి ఓ గోదావరిఖని, రామగుండం. ఆర్. ఎస్ (ఎస్. సి రైల్వే), కరీంనగర్ జిల్లా. ఆంధ్రప్రదేశ్.

తంతి చిరునామా : "FERTRAM"

టెండరు నెం : ఆర్.జి.పి/సి.ఇ/01/71

1.00 టెండరును కోరుతూ ప్రకటన

1.01: గోదావరి ఖనిలోవున్న రామగుండం ఫెర్టిలైజర్ ప్రాజెక్టుకు "వీల్డ్ హాస్టల్ భవన నిర్మాణానికి టెండరు"అని బ్రాన్డు అయిటము రేటుప్రకారం నీటు వేసిన టెండర్లను సి పి డబ్ల్యు డి, రాష్ట్ర పి డబ్ల్యు డి, ఎమ్.ఇ ఎస్, రైల్వేలు, భారత ప్రభుత్వ సంస్థల ఆమోదిత కంట్రాక్టర్లలో ఇందుకు సంబంధించిన తరగతికిచెందిన కంట్రాక్టర్లనుండి ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రామగుండం వారితరపున తీసుకొనబడును

1.02: భవనాన్ని నిర్మించవలసిన స్థలం ఆంధ్రప్రదేశ్‌లో కరీంనగర్ జిల్లాలో రామగుండం రైల్వేస్టేషన్ సమీపంలోవున్న గోదావరిఖనిలో వున్నది.

1.03: పని విస్తరణ: భూమి మట్టంవరకు పునాదిని రాండం రూబుల్ మేసనరీతోను, భూమట్టంనుంచి స్లింట్‌వరకు కోర్సు రూబుల్ మేసనరీతోను, సూపర్ స్ట్రక్చరును ఇటుకలతోను కప్పును ఆర్.సి.సి. స్లాబ్‌తోను అనేక గదులుపుండే ఈ సింగిల్ స్టోరీ భవనం వీల్డ్ హాస్టల్‌కొరకు నిర్మించవలెను. నిర్మాణ పనిలో భవనంలోపలనీటి నళ్లలు, పానిటరీ ఫిట్టింగ్స్, భవనం వెలుపల నీటి నళ్లయి సెవరేజ్ మరియు రోడ్డు నిర్మాణ పనులుకూడా వుంటాయి

1.04: పూర్తి చెయడానికి కాలపరిమితి: పని ప్రారంభించమని ఉత్తరాన్నిచ్చే తేదీనుంచి ఆరు క్యాలెండర్ నెలలు.

1.05: చెల్లించవలసిన ధరావతు మొత్తం రు 10,000/- (పదివేల రూపాయలు మాత్రమే ఈ మొత్తాన్ని ఏ) జాతీయంచేసిన షెడ్యూల్డ్ బ్యాంకుచే బ్యాంక్ గ్యారంటీలోగాని (బి) జాతీయంచేసిన/షెడ్యూల్డ్ బ్యాంకు వారి రిసీట్ డిపాజిట్‌లోగాని (సి) "ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్. రామగుండం డివిజన్" వారిపేరుమీద నెట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ చెల్లించబడే విధంగా డిమాండ్ డ్రాఫ్ రూపంలోగాని డిపాజిట్ చేయాలి

1.06: టెండరును సిరీఫారాలైన పంపాలి వీటిఖరీదు నెట్టుకు రు 20/- పోస్టల్ రొక్కం చెల్లించి అడిషనల్ ఎస్టిమేటర్ సూపరింటెండెంట్, ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, రామగుండం డివిజన్, గోదావరిఖని, పి. ఓ కరీంనగర్ జిల్లా చిరునామానుంచి గాని, అడిషనల్ చీఫ్ ఇంజనీర్ (సివిల్), ఏ అండ్ డి డివిజన్. సి. ఐ యస్ టి బిల్డింగ్ పి.ఓ.సింధ్రి ధన్‌బాద్ జిల్లా, బీహార్ చిరునామానుంచిగానిపొందవచ్చును ఈపారాలు ఖరీదు వాపసు చేయబడదు ఈ టెండరు డాకుమెంట్లు 1971 ఆగస్టు 6వ తేదీ నుంచి కార్యాలయం పనిచేసే రోజులలో ఉదయం 9నుంచి 11 గంటలమధ్య 2 గంటల నుంచి 4 గంటలమధ్య శనివారాలలో ఉ 9 నుంచి 11 గంటల మధ్య పొందవచ్చును టెండరు పారాలు పోస్టుద్వారా పంపబడవు వాటిని మరొకరికి ఇవ్వకూడదు ఈటెండరు పారాల వికయం 1971 ఆగస్టు 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు మాత్రమే జరుగుతుంది

1.07; టెండర్లు దిగువ సంతకంచేసినవారి కార్యాలయంలో 1971 సెప్టెంబరు 1వ తేదీన మధ్యాహ్నం 3 గంటలవరకు తీసుకుంటారు అవి అదేరోజున మధ్యాహ్నం 3-30 గంటలకు దిగువ సంతకంచేసిన వారిచేగాని వారి అనుమతి పొందిన ప్రతినిధిచేగాని ఆ సమయంలో హాజరుగావుండే టెండర్లు లేక వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును

1.08; టెండరును పంపదలచినవారు, తమ పూర్వానుభవాన్ని, నమ్మదగినవారు సిరప్రొంచడానికి అర్హతసోపతులను నిరూపించుకోడానికి తగిన పత్రాల ద్వారా రుజువుచేయాలి

1.09; ఏకారణం చూపకుండా ఏటెండరునైనా లేక అన్నిటిని నిరాకరించడానికి దిగువ సంతకం చేసిన వారికి అన్ని అధికారాలువున్నాయి అన్నిటికన్నా తక్కువ టెండరునే తీసుకోవాలన్న నియమంకూడా వారికిలేదు

1.10; టెండరుతోపాటు ఈమధ్య తీసుకున్న ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేటు ఒరిజినల్‌గాని ధృవపర్చబడిన కాపీనిగాని జతచేసి పంపాలి.

1.11; దిగువ సంతకం లేనివారి కార్యాలయంలో పుంచిన టెండరుపెట్టెలో టెండర్లను వేయాలి.

(సం) అడిషనల్ కన్‌స్ట్రక్షన్ సూపరింటెండెంటు

వేములవాడ సమితిలో పంటలకు తీవ్రనష్టం

ప్రభుత్వ సహాయానికై విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, ఆగస్టు 4

కరీంనగర్ జిల్లా వేములవాడ పంచాయితీ సమితిలో ఖరీఫ్ పంటలకు తీవ్ర నష్టం కలిగిందనీ వర్షాలులేని కారణంగా రైతులు అనేక ఇబ్బందులకు లోనవుతున్నారనీ, మంచి నీటికికూడా కరువు ఏర్పడిందనీ. వేములవాడ పంచాయితి సమితి అధ్యక్షుడు శ్రీ చెన్నారెడ్డి భగవంతరావు తెలియచేశారు

వర్షాలు లేకపోవడమేకాక వరి పంటలకు కాండంతొలిచే పురుగు బాధ పోకిందని, పంటలకు తీవ్రనష్టం చేకూరినదని, అయన అన్నారు

తాము ఇటీవల ముఖ్యమంత్రిని కలుసుకొని పరిస్థితిని వివరించి సహాయక చర్యలు గైకొనవలసినదిగా అభ్యర్థించినట్లు అయన తెలియచేసారు.

బంగ్లాదేశ్ సమస్యపై పాకిస్తాన్‌తో బ్రిటన్ మంతనాలు

లండన్, ఆగస్టు 4 (రాయటర్)

తూర్పు బెంగాల్ శరణార్థులు స్వదేశాలకు తిరిగి వెళ్ళడానికి అనుకూలమైన పరిస్థితులు కల్పించే విషయమై పాకిస్తానుతో బ్రిటన్ రహస్య సంభాషణలు కొనసాగిస్తున్నదని బ్రిటిష్ విదేశాంగమంత్రి నర్ అలెక్ డగ్లస్‌హ్యూమ్ మొన్న కామన్స్ సభలో చెప్పారు

సమితి వర్గాల కార్యదర్శి ఉథాంట్ యీ విషయంలో సాగిస్తున్న కృషిని బ్రిటన్ బలపరుస్తున్నదనికూడా అయన చెప్పారు.

వ్యవసాయ పెట్టుబడి సంస్థ చట్టం సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (పి టి ఐ)

వ్యవసాయ పెట్టుబడుల సంస్థ రిజర్వు బ్యాంకు నిర్వహిస్తున్న వ్యవసాయ సహాయక జాతీయ నిధినుండి రుణాలు తీసుకోవడానికి వీలు కల్పించే సవరణ బిల్లును లోక్‌సభ ఆమోదించింది.

ఢిల్లీ చర్చలపై రాష్ట్ర కాంగ్రెస్ శాసన సభ్యుల పార్టీ సమాలోచనలు

ఈ నెల 7, 8 తేదీలలో సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 4

రాష్ట్ర రాజకీయ పరిస్థితిని గూర్చి ఆలోచించడానికి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి శాసన సభా పార్టి సమావేశం ఈ నెల ఖరున ఏర్పాటు చేసున్నారు

ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు దేవరాజ్ అర్స్ తెలంగాణ ప్రజాసమితి నాయకులతో తెలంగాణ సమస్య పరిష్కారం గురించి జరుపుతున్న చర్చల దృష్ట్యా ఏర్పడిన పరిస్థితిపై ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల శాసన సభ్యులు వేర్వేరుగా సమావేశమై సమాలోచనలు జరిపారు

ప్రధానితో గంట సేపు సంభాషించి నగరానికి నిన్న ఉదయం వచ్చిన ముఖ్యమంత్రి చర్చల ధోరణి గురించి వ్యాఖ్యానించ నిరాకరించారు

స్థానిక కాంగ్రెసు వాదుల అభిప్రాయాలకు కేంద్ర నాయకులకు తెలుపడానికి వెళ్ళిన పి. సి. సి ప్రెసిడెంటు శ్రీ పి. నరసారెడ్డి తదితరులు కూడా తిరిగి వచ్చారు.

బాలామంది కాంగ్రెస్ కార్యకర్తలు ఆనందనిలయం చేరి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని అభినందించారు.

నిన్న ఉదయమే విధానసభలోని తన చేంబర్‌లో సీనియర్ మంత్రులతోను, కాంగ్రెస్ నాయకులతోను కొంతసేపు అయన రహస్యసమాలోచనలు జరిపారు

ప్రధానితోను, హోం శాఖ సహాయ మంత్రితోను తాను జరిపినచర్చలగురించి అయన శాసనసభాపార్టి సమావేశంలో వివరించవచ్చుననుకొంటున్నారు

శాసనసభపార్టి సమావేశం ఈ నెల 7,8 తేదీలలో ఏర్పాటుచేస్తున్నారని పి టి ఐ వార్తా సంస్థ తెలుపుతున్నది.

ఆ తేదీలలో ముఖ్యమంత్రి కరీంనగర్ పర్యటన కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నారు.

ఢిల్లీచర్చల గురించి విలేకరులు వదే వదే ప్రశ్నించగా బాలా స్వేచ్ఛగా కలిసి హాయిగా చర్చించామన్నారాయన, ఎంత స్వేచ్ఛగా అని ప్రశ్నించగా "బాలా స్వేచ్ఛగా" అని ఆయన సమాధానం చెప్పారు.

తెలంగాణ సమస్య సత్వరంగా పరిష్కరించాలని ప్రధాని అత్యుత పడుతున్నమాట నిజమేగాని రాష్ట్ర సమగ్రతత్వానికి భంగం కలిగించ డానికిగాని, ఏర్పాటు ధోరణులను ప్రోత్సహించడానికి గాని దోహదం చేసే చర్యలు మాత్రం తీసుకోబోరని అధికార కాంగ్రెస్ వర్గాలు గట్టి విశ్వాసంతో చెప్పున్నారు

ప్రధాని అన్ని దిక్కులను తెలుసుకున్నారు అయితే తానెట్లు ఆలోచిస్తున్నదీ ఎక్కడా వెల్లడ కానీయడం లేదని కూడా వారే అంటున్నారు

తెలంగాణ ప్రజాసమితి నాయకుడు డాక్టర్ చెన్నారెడ్డి ఆగస్టు 6న నగరానికి తిరిగి వస్తున్నారు. రావడానికి ముందు ఆయన ప్రధానినీ కేంద్ర నాయకులను మరో సారికలుసుకుంటారు సమస్యను ప్రధాని ఏవిధంగా పరిష్కరించ దలచున్నారో ఏమైనా బహుశా అప్పటికి తెలియవచ్చు.

10 కోట్ల గ్రాంటుకై బీహార్ అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 4 (యు ఎన్.ఐ)

రాష్ట్రంలో వరద బాధితుల సహాయ కార్యక్రమాలకోసం తక్షణం వది కోట్ల రూపాయల గ్రాంటు మంజూరు చెయ్యాలని కేంద్రాన్ని కోరినట్టు బీహార్ ముఖ్యమంత్రి శ్రీ లోలా నాయక్ శాస్త్రి ఇక్కడ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

కృష్ణగిరి లోక్‌సభ నియోజకవర్గంలో ముఖాముఖి పోటి

మద్రాస్, ఆగస్టు 4 (పి.టి.ఐ)

కృష్ణగిరి లోక్‌సభ నియోజకవర్గం ఉపఎన్నికలో కేంద్ర ప్రజారోగ్య మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ వరదదేశిక్ మధ్య ముఖాముఖి పోటి జరుగుతుంది

నామినేషన్లు దాఖలు చేసుకున్న 13 మందిలో 11 మంది తమ అభ్యర్థిత్వాలను వేరు ఉపసంహరించుకున్నారు.

మద్రాస్‌లో మరో ఇద్దరు కార్మిక నాయకుల అరెస్టు

మద్రాస్, ఆగస్టు 4 (యు ఎన్ ఐ)

అంతరంగిక భద్రతాచట్టం క్రింద ఇద్దరు మార్క్సిస్టు కార్మిక నాయకులను పోలీసులు అరెస్టుచేసారు.

రాష్ట్ర రవాణా సిబ్బందిసంఘ ప్రధాన కార్యదర్శి కె ఎం హారిఫుల్, మద్రాస్‌జిల్లా మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ పి. ఆర్. పరమేశ్వరన్‌ను ఈ చట్టంక్రింద నిన్న ఇక్కడ నిర్బంధించారు

ఇదే చట్టంక్రింద మరో ఇద్దరు మార్క్సిస్టు కార్మికనాయకులు శ్రీయుతులు పి పి చింతన్ తులెలర్ అరెస్టును తమిళనాడు రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి మండలి ఖండించినది

ఈ చట్టం, మామూలుగా సాగే కార్మిక సంఘాల కార్యకలాపాలను అణచడానికి ఉద్దేశించినదని రాష్ట్ర మార్క్సిస్టుపార్టి కార్యదర్శి శ్రీ కణ్ణనుందరం విమర్శించారు.

అక్రమ రవాణాచేస్తున్న బియ్యాన్ని దారిలో దోపిడీ చేసిన ప్రజలు

హైదరాబాద్, ఆగస్టు 4 (పి టి ఐ)

అదిలాబాద్ జిల్లాలో ఖమ్మం-పలారీ రోడ్డుపై ప్రయాణం చేస్తున్న మూడు లారీలను మంగళవారం లేట్ వేళవద ఆ చుట్టుపట్ల గ్రామాల ప్రజలు అటకాయించి ఈ లారీలలో అక్రమంగా రవాణా చేస్తున్న బియ్యాన్ని దోచుకున్నారు

పైన్సా, మిర్యాలగూడ, నడూరు ఈ మూడు గ్రామాలకు చెందిన దాదాపు నాలుగు వందల మంది కలసి ఈ మూడు లారీలను దోచుకున్నట్లు ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి సమాచారం అందినది

బియ్యం స్వంతదాన్లుకాని, లారీల యజమానులు గానీ ఎవరూ ఎట్టి ఫిర్యాదు చేయనప్పటికి పోలీసులు దొరవి తీసుకొని దోపిడీ దొంగలకై అన్వేషణ సాగిస్తున్నారు.

పాక్ సైనికులు పార్థసారథి విగ్రహాన్ని ధ్వంసం చేసిన సంఘటన

కృష్ణగిరి, ఆగస్టు 4 (పి టి ఐ)

బంగ్లాదేశ్‌లోని ఫరీద్‌పూర్ జిల్లానమాది నగర్‌లోకల బిల్వమండిరంలోని పార్థసారది విగ్రహాన్ని పాక్ సైనికులు గత నెల 26వ తేదీన ధ్వంసంచేశారు.

సమితి పరిశీలకుల నియామకంపై బాంగ్లాదేశ్ విమర్శ

ముజీబ్‌నగర్, ఆగస్టు 4 (పి టి ఐ)

యాహ్యాఖాన్ ఇంతకాలం బంగ్లాదేశ్ ప్రజలపై జరిపిన మారణహోమాన్ని మన్నించి విశ్రాంతి తీసుకొనడానికి అతనికి అవకాశంకలుగజేసి తిరిగి మారణహోమక్రియకు సన్నద్ధం అయ్యేందుకు అతనిని పురికొల్పడమేకాగలదని. సమితి అంతరదళంతో బంగ్లాదేశ్‌లో అమెరికా అంతర్జాతీయ సహాయనిపుణుల బృందాన్ని ఉంచాలన్న ప్రతిపాదనను స్వాధీన బాంగ్లాదేశ్ ప్రభుత్వ విదేశాంగశాఖ ప్రతినిధి వ్యాఖ్యానించారు.

యాహ్యాఖాన్ మానవమారణ హోమం సాగిస్తున్నాడని ఇన్నాళ్ళుగా వదే వదే బెంగాలీ ప్రజలు పెట్టుకున్న మొరను పెడచెవినపెట్టిన ఐక్యరాజ్యసమితి. అమెరికా ప్రభుత్వం: ఇప్పుడు ముక్తిపోత పొందిన విజయాలను పమ్ముచేయడానికై కొత్త ఎత్తుగడలను వేసున్నట్లు ఆయన ఆరోపించారు

అవామీలీగ్ అధికారపత్రిక 'జైబంగ్లా' నిన్న ప్రాసిన ఒకసంపాదకీయంలో బాంగ్లాదేశ్, భారతసరిహద్దులపై సమితి పరిశీలకులను నియమించే ప్రతిపాదనను ఖండించింది.

"ఈనాడు న్యూయార్కులో ఉన్న ఐక్యరాజ్యసమితి భవనం నికానికి "పాడె" మాత్రమే"ననీ దానిని మొట్టమొదట మోస్తున్నది నిక్సన్ ప్రభుత్వమే ననీ ఈ పత్రిక విమర్శించింది.

ఇదిలా ఉండగా అంతర్జాతీయసహాయ నిధి నిపుణులనూ, సమితి పరిశీలకులనూ నియమిస్తే వారికి సంపూర్ణంగా సహకరించగలమని పాకిస్తాన్ ప్రభుత్వం తెలియజేసినట్లు పాక్ రేడియో ప్రకటించినది.

కొచ్చిన్ రేవు కార్మికుల సమ్మె విరమణ

కొచ్చిన్, ఆగస్టు 4 (పి టి ఐ,)

కొచ్చిన్ రేవు కార్మికులు గత పది రోజులుగా సాగిస్తున్న సమ్మెను విరమించి నిన్న విధులకు హాజరైనారు.

ఆఖరుసారి వేలం

దావా నెంబరు ఐ. ఎ. 584 ఆఫ్ 70-ఓ ఎస్. నెం. 27 ఆఫ్ 61 లో హైదరాబాద్ జిల్లా మున్సిఫ్ మేజిస్ట్రిట్ (నార్త్, ఈస్ట్) వారి ఆదేశానుసారం నీకిందరాబాదీలో హస్మండి దుర్గాదాస్ వీధిలో వున్న 7-2-262 నెంబరు (పాత నెంబరు 2582) గల ఇల్లు అడ్వొకేట్ శ్రీ వెంకటేశం (కమిషనర్) వారి ఆధ్వర్యంలో 1971 ఆగస్టు 8వ తేదీ ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు ఆఖరు సారిగా వేలం వేయబడును.

ఖాజా ముల్తానీ అండ్ సన్స్

ఆక్షనీర్స్, కోఠి, హైదరాబాద్-1

(Khan & Sons)

హైదరాబాద్ టెలిఫోన్స్

ఇండియా మరియు ఇంగ్లాండ్

మధ్య ద్విపక్షీయ, త్రిపక్షీయ

క్రికెట్ టెస్ట్ మేచ్‌ల

గురించి తెలుసుకొనగోరుచారు

70171 నెంబరుకు ఫోన్ చెయండి

(B-8028)

సరిక్రొత్త రకాలలో స్టైలిష్‌గా వుండే

మా రెడిమేడ్ దుస్తులు, హోజియరీ,

సూటింగులు, షర్టింగులు

అందరికి మైమరపించేదిగా వుంటుంది.

R.G.BULCHAND & CO.

ఆర్. జి. బుల్‌చంద్ అండ్ కో

తిలక్‌రోడ్, (అబిడ్స్), హైదరాబాద్, ఫోన్: 55278

(B-8028)

ద్రాక్షను పెంచే వ్యవసాయ దారులకు

ముఖ్యమైనవార్త

పెంకి పురుగులు, పిండి పురుగులు, ఇతర చీడలను అతి త్వరగా అరికట్టుటకు హాలిడాల్ స్ప్రేం వాడండి.

దుమ్ము తెగులు, మచ్చల తెగులును నివారించుటకు ఎప్పుడునూ లోనకాల్ వాడండి.

బూడిద తెగులు, ఎర్ర తెగులును నివారించుటకు ప్రత్యేకంగా తయారైన మొరెస్టాన్ వాడండి.

హాలిడాల్, లోనకాల్, మొరెస్టాన్‌లను ప్రతి ప్యాకెట్‌తో వున్న కర పత్రంలో చెప్పబడినట్లుగా వాడండి.

ద్రాక్ష పై పచ్చే అన్ని చీడలు తెగుళ్లను తప్పక ఖర్చుతో నివారించుటకు తప్పక వాడండి.

BAYER నాణ్యతగల బేయర్ క్రిమినాశకములు

4.182 (7608)

ఆకాశవాణి

శుక్రవారం 6-8-1971

హైదరాబాద్-ఏ

405.4 మీ (740 కిలోసై.)
62.50 మీ (4800 కిలోసై)

ఉ॥ 6-00 మంది 7-45 వరకు
42.02 మీ (7140 కిలో సై)
ఉ॥ 8-00 మంది 9-30 వరకు
42-02 మీ (7140 కిలో సై)
ఉ॥ 9-45 మంది సా॥ 5-15 వరకు
62.50 మీ (4800 కిలో సై)
సా॥ 5-30 మంది రా॥ 10-30 వరకు

ప్రసారము 1

ఉ॥ 6-00 వందేమాతరం. 6-02 ఆంగ్లంలో వార్తలు 6-04 మంగళ ధ్వని కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 సూక్తిముక్తావళి 6-45 గానసుధ 7-02 ఆంగ్లంలో వార్తలు 7-04 కార్యక్రమ వివరణ 7-05 తెలుగులో వార్తలు 7-15 గాంధీ మార్గము 7-40 సంకీర్తనం 8-00 హిందీలో వార్తలు 8-10 ఆంగ్లములో వార్తలు 8-20 వి నరస్వతి వీణ 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ॥ 12-00 చిత్ర సీమ 12-20 హిందీ పాటలు 12-30 తెలుగులో వార్తలు 12-40 కార్మికుల కార్యక్రమం 1-10 వాద్యగోష్ఠి 1-30 తరుణిమండలి 2-00 ఆంగ్లములో వార్తలు 2-10 వాతావరణ సూచన, చిత్రసీమ 2-20 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 5-30 విజయవాడ వలె 5-35 ప్రసార విశేషాలు 6-00 ఆంగములో వార్తలు 6-02 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్ కడపలు మాత్రమే) 6-25 వ్యవసాయ దారులకు వార్తా ప్రసారము 6-30 ఇల్లూ వాకిలి 7-00 అనగ-అనగ కథానిక (పిల్లలకు) 7-15 తెలుగులో వార్తలు 7-35 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-45 చిత్రసీమ 8-00 నడుస్తున్న చరిత్ర 8-15 వి సరస్వతి వీణ 8-45 హిందీలో వార్తలు 9-00 ఆంగములో వార్తలు 9-15 సంగీత చర్చ, ఇ. సూర్యప్రకాశతో పరిచయం 9-30 శ్రీకృష్ణ జననం: హరికథ కె రాజశర్మ 10-20 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

217.4 మీ (1380 కిలో సై)

ప్రసారము 1

ఉ॥ 6.30 వందేమాతరం 6-40 ఈశ్వర అల్లా తేరేనాం 7-00 హిందీలో వార్తలు 7-02 విరామ సంగీతం 7-05 యువవాణి 8-50 ఉర్దూలో వార్తలు 9-00 శంకరరావు బీజాపూర్‌కర్: వేణువు 9-30 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 2-00 శంకర్‌రావు బీజాపూర్‌కర్: వేణువు 2-10 హిందీలో వార్తలు 2-20 పిల్లగానా 2-30 బహోత్ తేరీబాత్ 3-00 హిందీలో వార్తలు 3-02 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

5-30 యువవాణి, 6-05 హిందీలో వార్తలు 6-10 యువవాణి 7-00 హిందీలో వార్తలు 7-02 యువవాణి 7-45 హిందీలో వార్తలు 7-50 యువవాణి 8-00 హిందీలో వార్తలు 8-02 విరామ సంగీతం 8-05 మరాఠీ కార్యక్రమము 8-35 సుగం సంగీత్ 8-45 హిందీలో వార్తలు 9-00 పిల్లగానా 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-30 జనగణమన, ప్రసార సమాప్తి

విజయవాడ

257.1 (840 కి.సై)

ప్రసారము 1

ఉ॥ 6-00 వందేమాతరం, శుభోదయం. 6-02 ఆంగములో వార్తలు 6-04 ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని: దేవీస్తుతి నాతెనపి 6-40 సూక్తిముక్తావళి 6-45 పొలం పనులు 6-55 వీణ: నిలయవిద్వాంసుడు 7-05 తెలుగులో వార్తలు 7-15 గాంధి మార్గము 7-40 ప్రాంతీయ సంగీతం 8-00 హిందీలో వార్తలు 8-10 ఆంగములో వార్తలు 8-20 హైదరాబాద్ వలె 9-00 హిందీలో వార్తలు 9-12 ఆంగములో వార్తలు 9-14 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 11-45 చిత్రతరంగిణి 12-00 బాసా కృష్ణమూర్తి వీణ 12-30 తెలుగులో వార్తలు 12-40 కార్మికుల కార్యక్రమము విల్మ సంగీతం 1-10 తరుణి మండలి శ్రావణ పూర్ణిమ కదంబ కార్యక్రమము 1-40 పసిడి గంటలు 1-50 చిత్రతరంగిణి 2-00 ఆంగములో వార్తలు 2-10 బాసా కృష్ణమూర్తి: వీణ 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 5-35 హైదరాబాద్ వలె 5-55 సినిమా ప్రకటనలు 6-00 ఆంగములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 పద్మావతమ్ జి కమలమ్మ 6-25 వ్యవసాయ దారులకు 6-30 చిత్రతరంగిణి 7-05 తెలుగులో వార్తలు 7-15 వంట సీమలు: గ్రామీణ రేడియో గోష్ఠి ప్రశ్నలు జవాబులు వరసంట నాలిన తడువరి బరువుల వాడకం ప్రసంగం మార్కెట్ ధరలు వాతావరణ వివరాలు 7-45 యువభారతి 8-45 శాస్త్రీయ సంగీతం 9-00 ఆంగములో వార్తలు 9-15 లలిత సంగీతం 9-50 హరికథ (హైదరాబాద్ నుండి రిలే) 10-30 జనగణమన ప్రసార సమాప్తి.

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors of The Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastry.

అక్కరలేదు!

విక్స్ వేపొరబ్ జలుబు భారాన్ని వెంటనే తొలగిస్తుంది ముక్కుదిబ్బడ పోగొడుతుంది. తేలిగ్గా ఊపిరి తీసుకోనిస్తుంది. పాపహాయిగా, చక్కగా నిద్రపోతుంది.

విక్స్ వేపొరబ్ లో వున్న ఓ గొప్ప గుణం: జలుబు బాధలు కలిగే ముక్కు, గొంతు, గుండె, వీపుల మీద రాయచ్చు.

ముక్కుదిబ్బడ తొందరగా పోయి, జలుబు బాధ తగ్గి పాప ఎంత హాయిగా వుంటుందో మీ అంతట మీరే చూడగలరు. విక్స్ వేపొరబ్ ప్రత్యేకత ఏమంటే జలుబు బాధలు తీర్చడానికి అది రెండు విధాల పనిచేస్తుంది.

1 బయట-చర్మం మీద 2 లోపల-ఊపిరి ద్వారా

ప్రత్యేక గమనిక సత్వరం. మంచి ఫలితం కోసం, తగినంత విక్స్ వేపొరబ్ రాయండి....అంటే స్టాండర్డ్ సైజ్ (19 గ్రా. టీసా) పిల్లలకు 7, 8 సార్లు వస్తుంది: పెద్దలకు 3, 4 సార్లు.

బాగా గుణం కనబడ్డానికి ముక్కు మీద, గొంతు చుట్టు విక్స్ వేపొరబ్ రాయండి. గుండెమీద, వీపు మీద విక్స్ వేపొరబ్ బాగా పట్టండి. జలుబు భారం పూర్తిగా తీరేవరకు విక్స్ వేపొరబ్ వాడండి.

1. బయట-చర్మం మీద: విక్స్ వేపొరబ్ వెచ్చదనం జలుబు వల్ల కలిగే వంటి నొప్పుల్ని తగ్గిస్తుంది, హాయినిస్తుంది.
2. లోపల-ఊపిరి ద్వారా: విక్స్ వేపొరబ్ మందు ఆవిరిగా మారుతుంది. ఊపిరి పీల్చినప్పుడల్లా ఈ మందు ఆవిరి వంట్లో ప్రవేశించి, ముక్కుదిబ్బడను పోగొడుతుంది. గొంతు నొప్పిని, గుండెల్లో బరువును తగ్గిస్తుంది. ఈ విధంగా మీ జలుబు భారాన్ని మాయం చేస్తుంది.
12. గ్రాముల పెద్ద డబ్బా

VICKS VapoRub

విక్స్ వేపొరబ్-జలుబుబాధలకి ఆధునిక ఔషధం

రిచర్డ్‌సన్ హిందుస్థాన్ వారి ఉత్పత్తి